


www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SUNDAY 26TH OCTOBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 205 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 26 అక్టోబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 205 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఆఖరి వన్డేలో భారత్ ఘన విజయం

ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌ను భారత్ విజయంతో ముగించింది. సిడ్నీ వేదికగా శనివారం జరిగిన మూడో వన్డేలో టీమ్‌ఇండియా ఆల్?రౌండ్ ప్రదర్శనతో ఘన విజయం సాధించింది. స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ (121), విరాట్ కోహ్లి (74) చెలరేగడంతో 237 పరుగుల లక్ష్యాన్ని భారత్ 38.3 ఓవర్లలోనే ఛేదించింది. ఆసీస్ బౌలర్లలో జోష్ హేజిల్?వుడ్ 1 వికెట్ దక్కించుకున్నాడు. సెంచరీతో కదం తొక్కిన రోహిత్ శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. 237 లక్ష్య ఛేదనను రోహిత్- గిల్? ధాటిగానే ఆరంభించారు. కెప్టెన్ శుభ్?మన్ గిల్ (24), రోహిత్ బౌండరీలు బాదడంతో జట్టు స్కోర్ 10 ఓవర్లకు 60 దాటింది. ఈ దశలో గిల్?ను హేజిల్?వుడ్ ఔట్ చేశారు. ఆ తర్వాత ఆసీస్?కు మరో వికెట్ దక్కలేదు. విరాట్ కోహ్లీతో రోహిత్ చాలా రోజుల తర్వాత భారీ పార్ట్?నర్షిప్ నిర్మించాడు.

# వైన్ షాపుల డ్రాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

- మద్యం షాపుల డ్రాకు తొలగిన అడ్డంకులు
- 27న యధావిధిగా కలెక్టర్ల సమక్షంలో డ్రాలు
- ఏర్పాట్లు చేసుకోవాలని ఎక్సైజ్ శాఖ ఆదేశాలు



**హైదరాబాద్, అక్టోబర్25 :** (అక్షరం న్యూస్)
తెలంగాణలో మద్యం షాపుల డ్రాకు అడ్డంకులు తొలగిపోయాయి. వైన్ షాపుల డ్రాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో అక్టోబర్ 27న యధావిధిగా మద్యం షాపుల డ్రా పక్రియను ఎక్సైజ్ శాఖ నిర్వహించనుంది. కాగా, వైన్ షాపుల కేటాయింపు కోసం గడువు ముగిసిన తర్వాత కూడా దరఖాస్తులు తీసుకున్నారని పేర్కొంటూ ఐదుగురు మద్యం వ్యాపారులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై శనివారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ నెల 18వ తేదీ వరకు ఉన్న మద్యం టెండర్ల గడువును 23వ తేదీ వరకు పెంచారని పిటిషనర్ తరఫు న్యాయవాదాలు హైకోర్టుకు తెలిపారు. 23వ తేదీకి పెంచడం వల్ల ఐదువేలకు పైగా దరఖాస్తులు అదనంగా వచ్చాయని వివరించారు. ఇది తెలంగాణ ప్రోహిబిషన్ ఎక్సైజ్ యాక్ట్ నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఆర్టికల్ 12 (5) ప్రకారం గడువు పెంచడానికి అవకాశం లేదని పిటిషనర్ తరఫు న్యాయవాది

## 14వేల అంగన్వాడీ టీచర్

# హెల్పర్ల నియామకం

**గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లకు నియామక పత్రాల అందచేత.. వెల్లడించిన మంత్రి సీతక్క**



**హైదరాబాద్, అక్టోబర్25 :** (అక్షరం న్యూస్)
త్వరలో 14వేల అంగన్వాడీ టీచర్ హెల్పర్ల నియామకాన్ని చేపట్టబోతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మహిళా శిశు సంక్షేమాన్ని తమ ప్రభుత్వం ప్రాధాన్యతగా ఎంచుకుందని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. ఎన్నో సవాళ్లు ఉన్నా ఆకాశాన్ని చీల్చుకొని అంతరిక్షం వరకు మహిళలు చేరుకుంటున్నారని ఉద్ఘాటించారు. ఐసీడీఎస్ సేవలకు భారతదేశంలో దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ప్రాణం పోశారని నొక్కిచెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లుగా నియమితులైన అభ్యర్థులకు నియామక పత్రాలని శనివారం మంత్రి సీతక్క అందజేశారు. ఈ సందర్భంగా గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లుగా నియమితులైన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారితో మంత్రి సీతక్క ముచ్చటించారు. ఈరోజు 181 మంది సూపర్‌వైజర్లుగా నియామక పత్రాలు అందుకున్నారని చెప్పుకొచ్చారు. వేల మందితో పోటీపడి మీరు ఈ కొలువులు సాధించారని తెలిపారు. మీ నిరీక్షణలు ఫలించాయని అన్నారు. మీ ఉద్యోగ కలలను సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందని ఉద్ఘాటించారు. ప్రజల ఆశలు, అవసరాల మేరకు మీ వృత్తి ధర్మం ఉండాలని సూచించారు. ఉక్కు

## తన ఓటమికి కుట్ర

# ఉందో లేదో చెప్పాలి

- కుట్రలు చేసే నన్ను బయటకు గెంటేసారు
- హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం
- అమరుల కుటుంబాలకు సరైన గౌరవం దక్కలేదు
- నిజామాబాద్‌లో ప్రారంభమైన జాగృతి జనంబాటలో కవిత

**నిజామాబాద్,అక్టోబర్25 :** (అక్షరం న్యూస్)
గత 20 ఏళ్లుగా కేసీఆర్, భారత రాష్ట్రసమితి పార్టీ కోసం పని చేశానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అయితే తనను కుట్రలతో బయటకు పంపారని అన్నారు. శనివారం జాగృతి జనం బాటను నిజామబాద్ నుంచి ప్రారంభించారు. ఇవాళ నిజామాబాద్ జిల్లా, నవీపేట్ మండలం యంచ గ్రామంలో ఆమె పర్యటించి ప్రారంభ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నిజామాబాద్‌లో తాను ఓటమి పాలవ్వడం వెనుక కుట్ర ఉందో లేదో భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు ఆలోచించాలన్నారు. ఇంటి గుట్టు బయటపెట్టి.. కుట్ర చేసి నన్ను బయటకి పంపించారు. ఇప్పుడు నా దారి నేను వెతుక్కుంటున్నా. ఈ జిల్లా బిడ్డగా, కోడలిగా మీ ఆశీర్వాదం కోసం వచ్చా. 27 ఏళ్ల వయస్సులో ఉద్యమంలోకి వచ్చా. ఎన్ని కష్టాలు ఎదురైనా సరే సహనంతో ఎదురు చూశానని అన్నారు. నేను భారత రాష్ట్రసమితి పార్టీకి వ్యతిరేకంగా ఏమీ చేయలేదు. కానీ, కుట్ర చేసి నన్ను బయటకు పంపించారు. ఏం కుట్ర జరిగిందో పిల్లల్ని అడిగినా చెబుతారు. ఎన్ని అవమానాలు జరిగినా భరించాను. ఈ సమయంలో ఆశీర్వాదం కావాలని మీ ముందుకొచ్చానని అన్నారు. తొలి

➢ మిగతా 2వ పేజిలో..



# ఇంటర్ విద్యా విధానంలో మార్పులు

**వచ్చే ఏడాది నుంచే అమల్లోకి కొత్త సిలబస్**

**ఫిబ్రవరి 18 నుంచి ఇంటర్ పరీక్షలు**

**హైదరాబాద్, అక్టోబర్25 :** అక్షరం న్యూస్)
తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షల షెడ్యూల్ విడుదలయ్యింది. 2026 ఫిబ్రవరి 25 వ తేదీ నుంచి మార్చి 18 వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తామని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలను ఆయన మీడియాకు

➢ మిగతా 2వ పేజిలో..

# ముగిసిన చంద్రబాబు దుబాయ్ పర్యటన

**హైదరాబాద్ చేరుకున్న ఎపి సిఎం**

**హైదరాబాద్, అక్టోబరు25 :** అక్షరం న్యూస్)
దుబాయ్ పర్యటన ముగించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హైదరాబాద్ చేరుకున్నారు.. పెట్టుబడులే లక్ష్యంగా మూడు రోజుల పాటు దుబాయ్‌లో పర్యటించారు. ఈ పర్యటనలో ప్రముఖ వ్యాపారవేత్తలు, యూఏఈ మంత్రులతో.. 25 కీలక సమావేశాల్లో

➢ మిగతా 2వ పేజిలో..



# అమెరికా వీసాదారులకు ట్రంప్ మరో రూల్

**అడుగు పెట్టినా..బయటకు వెళ్లినా ఇక ఫోటో డేటా సేకరణ**

వాషింగ్టన్,అక్టోబర్25 వలసల నియంత్రణ దిశగా ట్రంప్ యంత్రాంగం మరో నిర్ణయం తీసుకుంది. అమెరికాయేతర పౌరులు దేశం వీడే లేక దేశంలోకి అడుగుపెట్టే సమయంలో అధికారులు వారి ఫొటోలు తీయనున్నారు. గ్రీన్‌కార్డుదారులతో

➢ మిగతా 2వ పేజిలో..

## ఏదో ఒకరోజు అమెరికా అధ్యక్షపీఠం అధిరోహిస్తా

**కమలా హ్యారిస్ ఆసక్తికర వ్యాఖ్యలు**

న్యూయార్క్,అక్టోబర్25 అమెరికా అధ్యక్ష పదవి కోసం తాను మరోసారి పోటీచేసే అవకాశం లేకపోలేదని మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ (ఐజీపజ్గీ÷జీ ఊజీససతిబ) తెలిపారు. తాను ఏదో ఒకరోజు దేశాధ్యక్షురాలిని

➢ మిగతా 2వ పేజిలో..

# బీసీ 11 కులాల ఫెడరేషన్ కార్పొరేషన్ సొసైటీలకు బడ్జెట్ మంజూరు చేయాలి

**తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బెల్లాపు దుర్గారావు**



కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 25/అక్షరం న్యూస్: తెలంగాణ బీసీ 11 కులాల ఫెడరేషన్ కార్పొరేషన్ సొసైటీకి బడ్జెట్ మంజూరు చేయాలని తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు. బెల్లపు దుర్గారావు అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలంగాణ బీసీ ఫెడరేషన్ కుల కులాల సమితి ముఖ్య నాయకుల సమావేశం ఇల్లందకుంట మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ దర్మల శంకర్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు దుర్గారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నన్ని రోజులు బీసీలను మోసం చేస్తూ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏ ఒక్క బీసీకి న్యాయం చేయలేదని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ల ముందు బీసీ డిక్లరేషన్ అనే కామారెడ్డిలో సభ పెట్టి బీసీలను అన్ని రంగాల్లో ఆదుకుంటామని మాట ఇచ్చి తీర అధికారంలోకి వచ్చాక బీసీ ఫెడరేషన్ కార్పొరేషన్లకు లోన్ ఇస్తానని చెప్పి దరఖాస్తులు తీసుకొని ఇప్పటివరకు మంజూరు చేయలేదని అన్నారు. బీసీలను విస్మరించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. అనంతరం తీర్మానాలను ప్రవేశపెట్టారు.

**ప్రవేశపెట్టిన ముఖ్యమైన తీర్మానాలు:-**

(1) సభ్యత్వం నమోదు రాష్ట్ర అధ్యక్షులు బెల్లపు దుర్గారావు ప్రారంభించినారు.

(2) 2019సం. లో బీసీ 11కులాల ఫెడరేషన్, కార్పొరేషన్లు కోఆపరేషన్ సోసైటీ లకు సబ్సిడీ దరఖాస్తు లను తీసుకొని లబ్ధిదారులకు గత ప్రభుత్వం ఒక్క రూపాయి ఇవ్వ లేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపెండింగ్ లబ్ధిదారులకు సబ్సిడీ బడ్జెట్ ఇవ్వాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసినారు.

(3)కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్ని కల మేనిఫెస్టోలో కామారెడ్డి బీసీ డిక్ల రేషన్ లో అభయహస్తం లో బీసీ కార్పొరేషన్ అనుబంధం బీసీ ఫెడరేషన్ లు, కార్పొరేషన్లు లు సంబంధిత కోఆపరేటివ్ సొసైటీ లకు రూ. 10లక్షలు సబ్సిడీ ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధికార ము లో నికి వచ్చి ప్రభుత్వం కొనసాగిస్తున్నారు. కానీ కో అప్ రేటివ్ సొసైటీ లను బీసి 11కులాల ఫెడరేషన్, కార్పొరేషన్ లను పట్టించు కోవడం లేదు. కావున ప్రభుత్వం వేంటనే బడ్జెట్ కేటాయించి సబ్సిడీ రుణాలు ఇవ్వాలి. అని తీర్మానించడం జరిగింది.

(4)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ 11కులాలు ఫెడరేషన్, కార్పొరేషన్లుల సంబంధించిన కో అప రేటివ్ సొసైటీలకు సెంట్రల్ యాక్ట్, స్టేట్ యాక్ట్ 1964కోఆపరేటివ్ యాక్ట్ బైలా ప్రకారంగా 5సంలు ఒక్క సారి ఎన్ని కలు జరగాలి. ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారిసొసైటీ లకు జరిపించ లని ప్రభుత్వను కోరినాము.

(5) కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 2వ సంవత్సరం కావస్తుంది. ప్రభుత్వంవచ్చిన నాటి నుండి ఆన్ లైన్ 15మంది సభ్యులు గల కోఆపరేషన్ సొసైటీ లు రిజిస్టర్ కావడం లేదు. బీసీ సంక్షేమ శాఖ తెలంగాణ ప్రభుత్వం సి. సి. జి కి పెండింగ్ బిల్ చెల్లింపులు జరగనందున సిస్టమ్ కు కనెక్షన్ ఇవ్వడంలేదు. ప్రభుత్వ ము సీసీ జి కనెక్షన్ కు బకాయిలు చెల్లించి ఆన్ లైన్ ద్వారా కోఆపరేటివ్ సొసైటీలు రిజిస్ట్రేషన్ చేయించాలి అని సమావేశం తీర్మానం చేసినది.

(6) బీసీ కులాల 11ఫెడరేషన్ లు, కార్పొరేషన్ లకు వెంటనే పాలక మండలికి ఎన్ని కలు ప్రభుత్వం జరిపించాలి.

(7) కేంద్ర ప్రభుత్వం యాక్ట్ 1964చట్టం కోఆపరేటివ్ సొసైటీస్. కేంద్రప్రభుత్వం తెలంగాణ లో నీ కోఆపరేషన్ సొసైటీ లను పట్టించు కొనికేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు. కేంద్ర ప్రభుత్వం సొసైటీ లకు సబ్సిడీ పథకాలు వర్తింపు చేయాలని కేంద్ర కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ సమావేశం తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ధర్ముల శంకర్ తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి హైదరాబాద్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీర్తి. యుఘందర్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు తొవిటి. సదా నంద చారీ కరీంనగర్ రాష్ట్ర కార్యదర్శి కాసుల కిరణ్ కుమార్ జమ్మికుంట, అంబటి. రవీందర్ రాజు కరీంనగర్ అలిపిరెడ్డి చంద్రమౌళి చైర్మన్ రాష్ట్ర ప్రణాళిక కమిటీ. కరీంనగర్ చింతల మల్లేశం అధ్యక్షులు కరీంనగర్ జిల్లాఏర్రో జు కిషన్ అధ్యక్షులు సిరిసిల్ల డా!!రామాగిరి లింగయ్య పెద్దపల్లి జిల్లా.బోనకుర్తి సాయికృష్ణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,గట్ల రమేష్ రాష్ట్ర కార్యవర్గసభ్యులు, పెద్దపల్లి )మూలమూరి రమేష్ రాష్ట్ర కార్యవర్గసభ్యులు చొప్పదండి. గోగుల స్వామి రాష్ట్ర ఉపాధ్యక్షులు ముద్రకోల రాజు జమ్మికుంట. వల్పి రెడ్డి సరోజన జమ్మికుంట బాణాల శ్రీకాంత్ హాజరయ్యారు.

## విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ




కరీంనగర్/చిగురుమామిడి, /అక్టోబర్ 25 (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం 62 మంది విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్, ప్రధానోపాధ్యాయులు పీ లక్ష్మణరావు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులకు మధ్యాహ్న భోజనాలకు ప్లేట్లు ఉపయోగపడతాయని, అలాగే పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేశారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు టాలెంట్ టెస్ట్ ఏర్పాటు చేసి వారికి ప్రోత్సాహంగా బహుమతి అందజేస్తామని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ జ్యోతి, ఉపాధ్యాయులు శంకర్, చంద్రశేఖర్, శ్రీనివాస్, కవిత, షర్మిల, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాపుల డ్రాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

**మొదటిపేజీ తరువాయి..** వివరించారు. ఈ నెల 23న జరగాల్సిన లక్కీ డ్రాను కూడా 27వ తేదీకి పొడిగించారని తెలిపారు. ప్రభుత్వం తరుపున అడిషనల్ అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ.. గడువు పెంచడం అనేది తెలంగాణ ప్రభుత్వ విధాన పరమైన నిర్ణయమని తెలిపారు. గడువు పెంచే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని వివరించారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ప్రభుత్వ వాదనలతో ఏకీభవించింది. ఈ మేరకు మద్యం దుకాణాల డ్రా ప్రక్రియ నిర్వహించేందుకు ప్రభుత్వానికి అనుమతి ఇచ్చింది. హైకోర్టు నుంచి మద్యం షాపుల డ్రాకు అనుమతి రావడంతో డ్రా పక్రియ ఏర్పాట్లను చేసుకోవాల్సిందిగా ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు 27న మద్యం షాపుల డ్రాకు ఎక్సైజ్ శాఖ అధికారులు ఏర్పాట్లు మొదలుపెట్టారు. జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా సోమవారం ఉదయం 11 గంటలకు మద్యం షాపుల డ్రా ప్రకియ నిర్వహించ నున్నారు. కాగా, తెలంగాణలోని 2620 మద్యం షాపులకు 95,137 దరఖాస్తులు వచ్చాయి. మద్యం షాపులకు వచ్చిన దరఖాస్తులను డ్రా పద్ధతిలో ఎంపిక చేసి లైసెన్స్‌లు జారీ చేయనున్నారు. డ్రా ఏర్పాట్లను పూర్తి చేయాల్సిందిగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి. హరికిరణ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 2,620 మద్యం షాపుల కోసం భారీ స్థాయిలో 95,137 దరఖాస్తులు వచ్చాయి. జిల్లాల వారీగా ఈ నెల 27న ఉదయం 11 గంటలకు దరఖాస్తుదారులు, ప్రజల సమక్షంలో జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా మద్యం షాపుల డ్రా పక్రియ కొనసాగనుంది. ఈ డ్రా ద్వారా కొత్త లైసెన్స్‌దారుల ఎంపిక జరగనుంది. అదిలాబాద్‌లో 40 మద్యం షాపులకు 771 దరఖాస్తులు, కోమురం భీం అసిఫాబాద్‌లో 32 షాపులకు 680, మంచిర్యాలలో 73 షాపులకు 1712, నిర్మల్‌లో 47 షాపులకు 3002, జగిత్యాలలో 71 షాపులకు 1966, కరీంనగర్‌లో 94 షాపులకు 2730, పెద్దపల్లి 77 షాపులకు 1507, రాజన్న సిరిసిల్లలో 48 షాపులకు 1381, ఖమ్మంలో 122 షాపులకు 4430, కొత్తగూడెం 88 షాపులకు 3922, జోగులాంబ గద్వాలలో 36 షాపులకు 774, మహబూబ్‌నగర్‌లో 90 షాపులకు 2487, నాగర్‌కర్నూల్‌లో 67 షాపులకు 1518, వనపర్తిలో 37 షాపులకు 757, మెదక్‌లో 49 షాపులకు 1920, సంగారెడ్డి 101 షాపులకు 4432, సిద్దిపేటలో 93 షాపులకు 2782, నల్లగొండ 155 షాపులకు 4906, సూర్యపేట్‌లో 99 షాపులకు 2771, యాదాద్రి భువనగిరిలో 82 షాపులకు 2776, కామారెడ్డి 49 షాపులకు 1502, నిజామాబాద్ 102 షాపులకు 2786, మల్కాజిగిరిలో 88 షాపులకు 5168, మేడ్చల్‌లో 114 షాపులకు 6063, సరూర్‌నగర్‌లో 134 షాపులకు 7845, శంషాబాద్‌లో 100 షాపులకు 8536 వికారాబాద్ 59 షాపులకు 1808, జనగామాలో 47 షాపులకు 1697, భూపాలపల్లి 60 షాపులకు 1863, మహబూబబాద్‌లో 59 షాపులకు 1800, వరంగల్ రూరల్‌లో 63షాపులకు 1958, వరంగల్ అర్బన్‌లో 65 షాపులకు 3175 దరఖాస్తులు వచ్చాయి.

## తన ఓటమికి కుట్ర ఉందో లేదో చెప్పాలి

**మొదటిపేజీ తరువాయి..** అడుగు మన గడ్డ మీద నుంచే వేయాలని వచ్చాను. గత 10 ఏళ్లలో మనం కొంత సాధించుకున్నాం. కానీ, అమర వీరుల కుటుంబాలకు దక్కాల్సిన గౌరవం, న్యాయం దక్కలేదు. వాటికోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. జనం బాటలో మేధావులు, విద్యార్థులు సహా అన్ని వర్గాలతో మాట్లాడతాను. అందర్నీ భాగస్వాములను చేస్తాను. ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి కావాలని నేను కోరుతున్నానని కవిత అన్నారు. ఇదే సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలపైనా నిలదీశారు. రైతన్నలకి ఎకరాకి 50 వేలు నష్టపరిహారం, ఆడబిడ్డలకు తులం బంగారం, పింఛన్ల పెంపు ఎప్పుడిస్తారంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. . రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గోదావరి పరివాహక ప్రాంతంలో పంటలు నీట మునిగాయని కవిత ఆరోపించారు. తెలంగాణలోని 9 గ్రామాల్లో ఐదు వేల ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లిందన్న కవిత, వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి నీటిని విడుదల చేసి ఉంటే, రైతులకు నష్టం జరిగేది కాదన్నారు. అధికారులు, మంత్రులు చేసిన పాపం, రైతులకు శాపంగా మారిందని ఆమె వాపోయారు. రైతులకు యూరియా సైతం అందించలేని అసమర్థ ప్రభుత్వమిదని, బోనస్, మద్దతు ధర ఇవ్వకుండా రైతులను అడుగడుగునా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ÷రిళిదావరి పరివాహక ప్రాంతాల్లో మరో మారు పంట నష్టం పై సర్వే నిర్వహించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. 'ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం రైతులకు అందించాలి. వరద ముంపు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ సందర్శించి నష్టాన్ని అంచనా వేయించాలి. రైతుల సమస్యలను రాజకీయంగా చూడకుండా.. ఆదుకునేందుకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మంత్రి తుమ్మల కృషి చేయాలి. ఆడబిడ్డలకు తులం బంగారం, పింఛన్ల పెంపు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే షకీల్ రైతుల పక్షాన పోరాటం చేయాలని కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తానని ఈ సందర్భంగా కవిత అక్కడి ప్రజలకు మాటిచ్చారు. కవిత రాకతో యంచ జనసంద్రంగా మారింది.

## ముగిసిన చంద్రబాబు దుబాయ్ పర్యటన

**మొదటిపేజీ తరువాయి..** పాల్గొన్నారు.. గల్ఫ్ దేశాల్లోని ప్రవాసాంధ్రులతోనూ సమావేశమయ్యారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు.. ఉన్న వనరులు.. రాష్ట్ర ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు.. ఇలా అన్ని వివరించారు సీఎం చంద్రబాబు.. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా జరగనున్న సిఐఐ ఇన్వెస్టర్స్ మీట్‌లో పాల్గొనేందుకు రావాల్సిందిగా అందరినీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు.. దుబాయ్‌లో తెలుగు ప్రజలతో నిర్వహించిన డయాస్పోరా సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. కీలక వ్యాఖ్యలు చేవారు.. గల్ఫ్‌లోని యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, ఓమన్, బహ్రెయిన్, ఖతార్ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో తెలుగు ప్రజలు ఈ సమావేశానికి హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. 30 ఏళ్లుగా దుబాయ్ వస్తున్నా కానీ, ఈ సారి దుబాయ్ లో తెలుగు ప్రజలు చూపిస్తున్న ఉత్సాహం గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు.. మొన్న ఎన్నికల్లో కూటమి గెలవాలని, సొంత డబ్బులతో రాష్ట్రానికి వచ్చి ఓట్లు వేసి, కూటమికి ఘన విజయం అందించారు. మీరు మా పైన చూపించిన నమ్మకాన్ని జీవితంలో మర్చిపోలేను అన్నారు చంద్రబాబు.. గల్ఫ్ లో ఉన్న తెలుగు వారు మొత్తం ఇక్కడే ఉన్నట్టు ఉంది.. నాడు మిమ్మల్ని గ్లోబల్ సిటిజెన్స్ గా ఉండాలని కోరుకున్నా.. మీరు గ్లోబల్ లీడర్స్ గా మారుతున్నారు అంటే, సంతోషంగా ఉందన్నారు.. గతంలో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్.. ఇప్పుడు విశాఖకు గూగుల్.. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ విశాఖలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివరించిన విషయం విదితమే..

### ఏదో ఒకరోజు అమెరికా అధ్యక్షపీఠం అధిరోహిస్తా

అవ్వొచ్చని, భవిష్యత్తులో వైట్‌హౌస్‌లో ఓ మహిళ ఉంటుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఓ వార్తాసంస్థ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై విమర్శలు గుప్పించారు. ఎన్నికల ప్రచార సమయంలో ఆయన గురించి చేసిన హెచ్చరికలు నిజమైనవేనని నిరూపితమయ్యాయన్నారు. నా మనవరాళ్లు వారి జీవితకాలంలో అమెరికాలో కచ్చితంగా ఓ మహిళా అధ్యక్షురాలిని చూస్తారు. బహుశా అది నేనే కావచ్చు. అధ్యక్ష ఎన్నికల్లో మరోసారి పోటీ విషయమై ఇంకా నిర్ణయమేదీ తీసుకోలేదు. కానీ.. రాజకీయాల్లో భవిష్యత్తు ఉందని ఇప్పటికీ భావిస్తున్నాను. నేను చేయాల్సిన పని ఇంకా పూర్తి కాలేదు. నా కెరీర్ మొత్తాన్ని సేవలో గడిపాను. అది నా రక్తంలోనే ఉందని కమలా హారిస్ పేర్కొన్నారు.

### అమెరికా వీసాదారులకు ట్రంప్ మరో రూల్

➢ **మొదటి పేజి తరువాయి**

పాటు వలసదారులందరికీ ఈ కొత్త నిబంధన వర్తించనుంది. ఫెడరల్ రిజిస్టర్‌లో తాజాగా ఈ నిబంధనలను ప్రచురించారు. వాటి ఆధారంగా ఏ మార్గంలో అయినా దేశాన్ని వీడే, దేశంలోకి అడుగుపెట్టే వారి ఫొటోలు, డేటా సేకరణను యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (అఃఖ) పెంచనుంది. ఫేక్ ట్రావెల్ పేపర్లను గుర్తించేందుకు, జాతీయ భద్రతను బలోపేతం చేసేందుకు డిసెంబర్ 26 నుంచి ఈ నిబంధనలను అమలు చేయనుంది. వివిధ మార్గాల్లో ఇమ్మిగ్రేషన్ చట్టాల నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించేవారిని, వీసా గడువు ముగిసిన తర్వాత కూడా దేశంలోనే ఉంటున్నవారిని గుర్తించేందుకు వీలవుతుందని ట్రంప్ యంత్రాంగం భావిస్తోంది.

## 14వేల అంగన్వాడీ టీచర్ హెల్పర్ల నియామకం

**మొదటిపేజీ తరువాయి.** మహిళ ఇందిరాగాంధీ ప్రతి మహిళకు గౌరవం, ప్రతి చిన్నారికి సంరక్షణ ఉండాలనే లక్ష్యంతో ఐసీడీఎస్ సేవలను, అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించారని గుర్తుచేశారు. అంగన్వాడీ కేంద్రాలకు తెలంగాణలోనే మొదటిసారిగా ప్రారంభించారని వివరించారు. 1970లో మహబూబ్‌గర్ జిల్లాలో ప్రయోగాత్మకంగా అంగన్వాడీ సేవలను ప్రారంభించారని తెలిపారు. అక్కడ సక్సెస్ కావడంతో దేశవ్యాప్తంగా అంగన్వాడీ సేవలను ఇందిరా గాంధీ విస్తరించారని పేర్కొన్నారు మంత్రి సీతక్క. 'అంగన్వాడీ హెల్పర్ నుంచి మహిళా శాఖ సెక్రెటరీ వరకు ఈరోజు కొలువులు ఉన్నాయంటే అదంతా ఇందిరాగాంధీ చలువే. అందుకే ప్రతి ఒక్క మహిళ ఇందిరా గాంధీకి రుణపడి ఉండాలి. మన రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలను పటిష్ట పరుస్తున్నాం. పౌష్టికాహారానికే అంగన్వాడీ కేంద్రాలను పరిమితం చేయకుండా.. ప్రాథమిక విద్యను సైతం చిన్నారులకు అందజేస్తున్నాం. అమ్మ ఆప్యాయతకు నిలయాలుగా అంగన్వాడీ కేంద్రాలు మారుతున్నాయి. అంగన్వాడీ చిన్నారులకు 57 రకాల ఆట వస్తువులు, యూనిఫామ్‌లు ఇస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ. మన దేశ భవిష్యత్తు అంగన్వాడీ కేంద్రాల్లోనే ఉంది. అందుకే ప్రతి ఒక్క సూపర్‌వైజర్ తన వృత్తి ధర్మాన్ని నిక్కచ్చిగా పాటించాలి' అని సూచించారు మంత్రి సీతక్క. 'ఒక్కో సూపర్‌వైజర్ కింద 25 అంగన్వాడీ కేంద్రాలు ఉంటాయి. అంగన్వాడీ కేంద్రాల్లో ఎక్కడా చిన్న లోపం లేకుండా పర్యవేక్షించాల్సిన బాధ్యత మీదే. నియామక పత్రాలు అందుకొని ఈరోజు నుంచి మీరు మహిళా శిశు సంక్షేమ శాఖలో సూపర్‌వైజర్లుగా పనిచేస్తున్నారు. మీ ఉద్యోగ బాధ్యతల్లో ఇది ప్రాథమిక దశ... ఎలాంటి తప్పటడుగులు వేయొద్దు. పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది. తెలంగాణలో పోషకాహార లోపాన్ని నిర్మూలించడంలో సూపర్‌వైజర్లు కీలక పాత్ర పోషించాలి. మెరుగైన, బలమైన తెలంగాణ నిర్మాణంలో మీరంతా భాగస్వాములు కావాలి. అంగన్వాడీ చిన్నారులపై కేవలం సానుభూతి ఉంటే సరిపోదు. అంగన్వాడీ సిబ్బందికి ఎన్నో రకాల ప్రయోజనాలు కల్పిస్తున్నాం' అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## ఇంటర్ విద్యా విధానంలో మార్పులు

**మొదటిపేజీ తరువాయి..** తెలిపారు. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్‌లో కూడా ల్యాబ్స్, ప్రాక్టికల్స్ ఎగ్జామ్స్ ఉంటాయని, ఇంగ్లీష్‌లో ఉన్నట్లుగానే మిగతా భాషల్లోనూ ప్రాక్టీకల్స్ నిర్వహిస్తామని వెల్లడించారు. 12 ఏళ్ల తర్వాత ఇంటర్ సిలబస్‌లో మార్పులు జరగబోతున్నట్లు తెలిపారు. మ్యాథ్స్, ఫిజిక్స్ , కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సిలబస్ మారబోతున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ విద్యా విధానంలో మార్పులతో పాటు పరీక్షల తేదీలను ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య విడుదల చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో కూడా ల్యాబ్స్ , ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఉంటాయి.. అలాగే, ఇంటర్ సిలబస్ లోనూ మార్పులు చేసినట్లు ప్రకటించారు. 12 సంవత్సరాల తర్వాత మ్యాథ్స్, ఫిజిక్స్ కెమిస్ట్రీ, బొటనీ, జువాలాజీలో సిలబస్ లో మార్పులు జరిగాయని ప్రకటించారు. హ్యూమానిటీస్ స్జబెక్టుల్లో యాక్టివిటీ బేస్డ్ సిలబస్ ఏప్రిల్ మొదటి వారంలో బుక్స్ అందుబాటులోకి వస్తాయని ఇంటర్ బోర్డు సెక్రటరీ వెల్లడించారు. అలాగే, కొత్త కోర్స్ కోర్స్ ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య చెప్పుకొచ్చారు. ఇంగ్లీష్ లో ఉన్నట్టు గానే మిగతా లాంగ్వేజెస్ లోనూ ప్రాక్టికల్స్ ఉంటాయి. ఇకపై 80 మార్కులు ఎక్స్‌టర్నల్, 20 మార్కులు ఇంటర్నల్ మార్కులుగా ఉంటాయన్నారు. ల్యాబ్ ప్రాక్టికల్స్ ప్రతి సంవత్సరం 15 మార్కుల చొప్పున నిర్వహించనున్నారు. అంతేకాకుండా, ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నట్లు ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు.

# వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే





**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 25/అక్షరం న్యూస్ :-**
నాగులచవితి సందర్భంగా కేసముద్రం పట్టణ కేంద్రంలో అమినాపురం గ్రామంలో శ్రీ మహాలక్ష్మి గోదాసమేత శ్రీ వేంకటే–శ్వర స్వామి వారినీ స్థానిక నాయకులతో దర్శించుకున్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, జిల్లా యూత్ అధ్యక్షులు సురేష్, డైరెక్టర్లు జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీపై వర్క్‌షాప్ ప్రారంభం



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 25 అక్షరం న్యూస్‌బీ**
మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించనున్న "సైబర్ సెక్యూరిటీ" అంశంపై వర్క్‌షాప్‌ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాపిడ్ స్కిల్ సంస్థ నుండి రిసోర్స్ పర్సన్ అమన్ ఎలుగం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, "మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో అత్యాధునిక సాంకేతిక సదుపాయాలు విద్యార్థుల అభ్యాసానికి మేలుచేస్తున్నాయి. ఈ సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటే వారి భవిష్యత్తు మరింత ప్రకాశవంతంగా ఉంటుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ. నవీన్ కుమార్, డైరెక్టర్ నవత, ప్రిన్సిపల్ డా. టీ. శ్రీనివాస్, అకౌంట్స్ ఆఫీసర్ పీ. పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె. వెంకటేశ్వర్లు, డా. వి. శ్రీధర్, అనిల్, శశికాంత్, రమ్య, వినోద, శరణ్య తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో సైబర్ సెక్యూరిటీ అవగాహన పెంపుదలకు, నూతన టెక్నాలజీలను అర్థం చేసుకునే దిశగా ఈ వర్క్‌షాప్ ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

# ప్రతి ఒక్కరికి జీవిత బీమా ఉండాలి

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా తో కుటుంబాలకు ఎంతో మేలు.. మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్



**పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 25 అక్షరం న్యూస్**
:ప్రతి ఒక్కరు జీవిత బీమా తీసుకోవాలి ఎందుకంటే ఇది కుటుంబానికి ఆర్థిక భద్రతను అందిస్తుందని కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన లోమిత నిర్మల గత సంవత్సరం శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్ ద్వారా 21,803 ప్రీమియం పాలసీ కట్టగా అనారోగ్యంతో లోమిత నిర్మల ఇటీవల మరణించగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్ ద్వారా మంజూరైన 3,76,500 రూపాయల చెక్కును మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, ఏజీఎం రాకేష్ చేతుల మీదుగా నామిని రుకమయ్య కు అందజేశారు. అనంతరం అతిథులను శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీవిత బీమా తీసుకోవాలని వారు సూచించారు. జీవిత బీమా అవసరంపై గ్రామాల్లో ఎక్కువగా అవగాహన కల్పించాలని వారు తెలిపారు. పాలసీ చేసిన పాలసీదారుడు ప్రతి సంవత్సరం వారి వారి పాలసీలను రెన్యువల్ చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలపైన భారతదేశంలో ప్రతి ఒక్కరికి జీవిత బీమా కలిగి ఉండాలని ఉద్దేశంతో జిఎస్టి తొలగించిందని అన్నారు. 2047 సంవత్సరంలోగా ప్రతి వ్యక్తికి జీవిత బీమా కలిగి ఉంటే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది అన్నారు. ప్రతి ఒక్కరూ జీవిత బీమా కలిగి ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్య, ఏజిఎం రాకేష్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఓజ్జ శ్రీనివాస్, సేల్స్ ఆఫీసర్ మేకల జనార్దన్ రెడ్డి, డివిజనల్ మేనేజర్ గుర్రం శివ ,బ్రాంచ్ మేనేజర్ పిట్టల శివకుమార్,మాజీ సర్పంచులు దేవేందర్ రావు మాదాసి సతీష్ ఆరెల్లి రమేష్, డి వో లు ,ఎస్ ఓ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- కొనుగోలు కేంద్రాలలో కనీస మద్దతు ధర –తేమ శాతం వచ్చిన మొక్కజొన్న తక్షణమే కొనుగోలు చేయాలని సూచించారు
- రైతులకు మద్దతు ధర లభించాలంటే కొనుగోలు కేంద్రాలు ఉంటేనే సాధ్యం అవుతుంది
- రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయడం పై హర్షం వ్యక్తం చేస్తున్నాం
- వ్యవసాయం చేయడంలో రైతును మించిన అనుభవజ్ఞుడు ఎవరు లేరు –కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి





**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 25/ అక్షరం న్యూస్ :-**
కేసముద్రం పట్టణ కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన మార్కెఫెడ్ వారి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ వ్యాపారస్తులు రైతులను మోసం చేయొద్దని, మార్కెట్ లో ఎలాంటి ఇబ్బందులు,రాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు రైతులు మార్కెట్ కు ధాన్యం తీసుకొచ్చేటప్పుడు శుభ్రం చేసి తీసుకు రావాలని ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. రైతులు ఎండనక వాననక ఎంతో కష్టపడి పంటలను పండించి ప్రభుత్వం కల్పిస్తున్న కనీస మద్దతు ధరతో అమ్ముకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే డా మురళి నాయక్ తెలిపారు. రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించింది అన్నారు. 14 శాతం తేమతో 2400 రూపాయలు మొక్కజొన్నలకు ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఎప్పుడు రైతుల మేలు కోరుతుంది అన్నారు. మొక్కజొన్నలు,పత్తి,వరి,మిర్చి, రైతులు ఏ పంట పెట్టిన ఆ పంటకు ప్రభుత్వం మద్దతు ఇచ్చి రైతులను పంట నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము ఈ రాష్ట్రంలో 22 నెలల కాలంలో చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడు అన్నారు.

బిఆర్ఎస్ నాయకులు ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసిన ఈ తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు పోతుంది అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు 24 గంటలు రైతులకు కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఇప్పటికే 200 యూనిట్ల కరెంటు మాఫీ,రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు,10 లక్షల ఆరోగ్యశ్రీ, మహిళలకు జీరో వడ్డీకి రుణాలు, సన్న వడ్లకు బోనస్ ఎన్నో పథకాలతో ముందుకు పోతుంది అన్నారు. గత వేసంగి, ప్రస్తుత వర్షాకాలం పంటలకు ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇవ్వబోతుంది అన్నారు. వ్యవసాయం చేయడంలో రైతును మించిన అనుభవజ్ఞుడు ఎవరు లేరు అన్నారు. ఈ భూమిలో ఏ పంట పెడితే పండుతుందో రైతు ఆ మట్టిని బట్టి చెప్పుతాడు అన్నాడు. త్వరలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ప్రారంభించి గింజ కటింగ్ లేకుండా వారి ధాన్యం కొనడం జరుగుతుంది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తో పాటు స్వయాన రైతు అయిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రతినిత్యం రైతుల కోసమే ఆలోచన చేస్తూ వారి సంక్షేమం కోసం ఎన్నో గొప్ప గొప్ప మార్పులు తీసుకొస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ఎమ్మార్వో వివేక్, ఎంపీడీవో క్రాంతి,డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న ,ఆర్టీవో నెంబర్ రావుల మురళీ, ఇనుగుర్తి మండల అధ్యక్షులు సతీష్,జిల్లా యూత్ అధ్యక్షులు సురేష్, డైరెక్టర్లు, మార్కెట్ అధికారులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలి





**విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు**
**ఎమ్మెల్యే డా మురళి నాయక్**
**ఎమ్మెల్యే డా మురళీ నాయక్ ను సన్మానించిన జిపిఓలు**
**కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే డా మురళీ నాయక్.**

**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 25/ అక్షరం న్యూస్ :**
ప్రజా ప్రభుత్వంలో అధికారులు ఆయా శాఖల సిబ్బంది పారదర్శకంగా విధులు నిర్వహించాలని విధుల్లో నిర్లక్ష్యం చేస్తే ఎలాంటి వారైనా కఠిన చర్యలు తప్పవని,మండల అభివద్ధికి అధికారుల సమన్వయం కీలకమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా మురళి నాయక్ అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో రైతు వేదికలో ఎంపీడీవో క్రాంతి కుమారి అధ్యక్షతన పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది సమీక్ష కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లు, విద్యుత్,వ్యవసాయ, పంచాయతీరాజ్,రెవిన్యూ, అటవీ, నీటి పారుదల, రోడ్డు భవనాలు, వైద్యశాఖ, మిషన్ భగీరథ పలు శాఖలపై ఆయేషా కళా అధికారుల పై సమీక్షించారు పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు మండలంలో పలు గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే డా మురళి నాయక్ అందజేశారు రైతు వేదిక కార్యాలయంలో సమీక్ష సమావేశం అనంతరం కళ్యాణ లక్ష్మి 15 మంది లబ్దిదారులకు 1,501,740/– రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తున్న వారికి చర్యలు తప్పవని, ధోరణి వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని కొందరు వివిధ శాఖల్లో పని చేసే అధికారులు సిబ్బంది ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని మండిపడ్డారు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వద్ద కార్యదర్శిలు డబ్బులు వసూలు చేస్తున్నారని అట్లాంటి కార్యదర్శులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇటీవల ప్రజా ప్రభుత్వం గ్రామాలలో సంక్షేమం కోసం గ్రామ రెవెన్యూ వ్యవస్థను ప్రతిష్ట చేసేందుకు జిపిఓలను నియమించిన దాన్ని కార్యదర్శిలు జిపిఓలు కలిసి గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించాలని,పారదర్శకంగా విధులు నిర్వహించి ప్రభుత్వానికి పేరు తీసుకురావాలని కోరారు. ప్రతి నెలకు ఒకసారి తప్పనిసరిగా అధికారులతో రివ్యూ నిర్వహిస్తానని పురోగతిపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని కోరారు. సమీక్ష సమావేశంలో పలు శాఖలకు సంబంధించిన పూర్తి నివేదికలను సమగ్రంగా అందజేయాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశించారు. మండలలోని వివిధ గ్రామాలలో గ్రామ పరిపాలన అధికారులుగా బాధ్యతలు చేపట్టిన వారు మండల కేంద్రానికి సమీక్ష సమావేశంనికి విచ్చేసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా మురళి నాయక్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,ఎమ్మార్వో వివేక్, ఎంపీడీవో క్రాంతి కుమారి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీవో నెంబర్ రావుల మురళీ, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, మాజీ పీసీసీ సభ్యులు దాస్రు నాయక్, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం




**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 25 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలోని స్థానిక ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల అటానమస్ యందు కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ యూనిట్ పెద్దపల్లి ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ సహకారంతో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు రక్తదానం చేయడం జరిగింది ఈ సందర్భంగా కళాశాల అకాడమీ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మరియు ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ మాట్లాడుతూ తమ యొక్క కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా శనివారం నేషనల్ బ్లడ్ డొనేషన్ డే వారోత్సవాలు పురస్కరించుకొని ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగింది 35 మంది రక్తదానం చేయడం జరిగింది రక్తదానం చేయడం ద్వారా మంచి చాలా ఉత్సాహంగా ఉంటారని ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తే కనుక ఎలాంటి రుగ్మతలు రావు అని తమ కళాశాల తరఫున ఈరోజు రక్తదానం చేసిన ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందనలు తెలియజేయడం జరిగింది అనంతరం దాసరి ప్రశాంత్ రెడ్డి జన్మదినం కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ అశోక్ కుమార్ ,డాక్టర్ మణి గణేష్, ఏవో సురేష్, రాజిరెడ్డి, చందు, ప్రభాకర్, పద్మిని, రాజు, చంద్రశేఖర్, అశోక్, లవన్ లావణ్య లీనా మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# గ్రామ యువత గ్రామ ప్రజలు ఆర్థిక సహాయం అందజేత

## ... మృతుడి కుటుంబానికి చేయూత

**పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 25, అక్షరం న్యూస్:**



గ్రామ యువత మరియు గ్రామ ప్రజలు ఆర్థిక సహాయం అందించడం అనేది సంఘీభావానికి ప్రతీక ఇది ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తుంది అనారోగ్యాలు మరణాలు వంటి కష్ట సమయాలలో కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామంలోని దబ్బేట అనిల్ ఇటీవల మృతి చెందాడు వారి కుటుంబ సభ్యులకు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉండడం వల్ల వారి కూతురు అన్విత వినూత్న,లకు స్థానిక గ్రామ యువత మరియు గ్రామ ప్రజలు మానవత దృక్పథంతో ఆర్థికంగా రూ.20 వేల రూపాయలను ఆదుకోవడానికి ఒక చిన్న ప్రయత్నంలో భాగంగా సుకన్య సమృద్ధి యోజన పోస్ట్ ఆఫీస్ పథకం ద్వారా పిక్స్ చేసి సాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇల్లందుల రమేష్ గౌడు, దర్మూల రవి,వేలిసాల శ్రీనివాస్, కొత్తూరి రాజు, ఓరుగంటి హరీష్,దబ్బేట రామ్మూర్తి, దర్మూల రమేష్,బండి రాజు, దర్మూల శివాజీ, ఏదుల్ల భూమేష్ తదితరులు పాల్గొన్నారు

# నాగుల చవితి వేడుకల్లో..మాజీ జడ్పిటిసి వంగళ



**పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 25, అక్షరం న్యూస్:**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని జాఫర్ ఖాన్ పేట గ్రామంలో నాగుల చవితి వేడుకలను కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ జెడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి పలువురు నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు. నాగ దేవత విగ్రహానికి పంచామృతలతో అభిషేకం నిర్వహించారు.ప్రజలంతా ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకున్నట్లు ఆయన తెలిపారు.అనంతరం జెండా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ కుమార్ మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు

# కుమారుడి జ్ఞాపకార్థం దాతృత్వం చాటిన దంపతులు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

చేతికందివచ్చిన చెట్టంత కొడుకును కోల్పోయిన పుట్టెడు దుఃఖంలోనూ ఓ అభాగ్య కుటుంబానికి ఆపన్న హస్తం అందించడానికి ముందుకొచ్చారు గోదావరిఖని కాకతీయ నగర్ కు చెందిన సిరిపురం శ్రీనివాస్-మమత దంపతులు. గత సంవత్సరం రోడ్డు ప్రమాదానికి గురై మరణించిన తమ కుమారుడు సిరిపురం వంశీ ప్రథమ వర్ధంతి సందర్భంగా, ఆయన స్మారకార్థం.. ప్రమాదానికి గురై అచేతన స్థితిలో ఉన్న స్థానిక గంగా నగర్ కు చెందిన మమతగిరి సతీష్ కుటుంబానికి నెలరోజులకు సరిపడా నిత్యావసర సరుకులను శ్రీనివాస్, మమత దంపతులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులు మాట్లాడుతూ పుట్టెడు దుఃఖంలో కూడా కుమారుడి యాదిలో ఇతరులకు సహాయపడడం అభినందించదగిన విషయమన్నారు. ఈ నిస్సహాయ కుటుంబానికి సహాయంచేయడానికి దాతలు ముందుకు రావాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సతీష్ తల్లి శోభమ్మ, భార్య ఉమతోపాటు శ్రీనివాస్ కుటుంబసభ్యులు వాణి, కళాకారులు మేజిక్ రాజా, కాసిపాక రాజమౌళి, బోడకుంట వెంకట్రాజం, వెంకటలక్ష్మి, మాదరి వాసు, బీరుక లక్ష్మణ్, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నష్టం కలిగిస్తే ఉపేక్షించేది లేదు.



## కస్తూరిబా ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన.. ఎమ్మెల్యే మురళి నాయక్

### మెను ప్రకారం భోజనం పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేసిన విద్యార్థులు

### ప్రిన్సిపాల్ వైఖరిపై సహచార ఉపాధ్యాయుల ఫిర్యాదు.

**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 25/అక్షరం న్యూస్ :**

-కేసముద్రం మండలం మహమ్మద్ పట్టణంలో కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ విద్య బోధన తీరు విద్యార్థుల సమస్యలపై ఆరా తీశారు.పలువురు విద్యార్థినీలు భోజనం సరిగా పెట్టడం లేదని ప్రభుత్వం ఇచ్చిన మెను ప్రకారం భోజనం పెట్టడం లేదని ఎమ్మెల్యే మురళి దృష్టికి తీసుకువచ్చారు.దీనికి స్పందించిన ఎమ్మెల్యే డా మురళి నాయక్ పాఠశాల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఉపాధ్యాయులు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు గత పదివేలు విద్యా వ్యవస్థ కుంటుపడిందని రేవంత్ సర్కార్ ఏర్పడ్డాక విద్యతోనే సమాజం అభివృద్ధి జరుగుతుందనే దృఢ సంకల్పంతో గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతానికి రేవంత్ సర్కార్ పెద్దపీట వేస్తుందని అన్నారు.

గురుకులాలలో ఆశ్రమ పాఠశాలలో డైట్ మెనూ ఛార్జింగ్ పెంపు చేసి ఉపాధ్యాయుల రిక్రూట్మెంట్లు అంతేకాకుండా మూతపడ్డ పాఠశాలలను తెరిపించడం ఇలా ఎన్నో విద్యాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న కొంతమంది ఉపాధ్యాయుల పనితీరు పట్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని అన్నారు. పాఠశాల నిర్వహణ ఉపాధ్యాయుల పనితీరు సరిగా లేని ఉపాధ్యాయ పట్ల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారిని కోరారు ప్రతిరోజు విద్యాలయాలను ఎమ్మెల్యే మురళి నాయక్ ఆకస్మికత్వానికి చేయడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ఆర్టీవో నెంబర్ రావుల మురళీ,డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, మండల నాయకులు బండారి దయాకర్ తదుపరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి గ్రామ ప్రజలకు సౌకర్యాలు కలిగించిన జిఎం ఎమ్మెల్యేకు మడిపల్లి మల్లేష్ కృతజ్ఞతలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ మేడిపల్లి గ్రామ ప్రజల సౌకర్యార్థం సింగరేణి సి ఎస్ ఆర్ నిధులనుండి బయో టైలెట్స్ ను నిర్మాణం చేయడం జరిగిందని ఒకటో డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు అనంతరం డివిజన్ అధ్యక్షులు మల్లేష్ మాట్లాడుతూ శనివారం రోజున సింగరేణి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్ రైతు వేదిక పక్కన నిర్మాణం చేసిన బయో టైలెట్స్ ను పరిశీలించరని బయో టాయిలెట్స్ పనులను పరిశీలించి చాలా బాగా నిర్మాణం చేశారని అధికారులను మరియు కాంట్రాక్టర్ ను అభినందించారని టాయిలెట్స్ కు కరెంటు సౌకర్యంతో పాటు 24 గంటల నీళ్ల సౌకర్యం కూడా కల్పించాలని అధికారులకు సూచించారని మల్లేష్ తెలిపారు, రైతు వేదిక పక్కనే ఉన్న కమ్యూనిటీ హాల్ ను కూడా జిఎం లలిత కుమార్ పరిశీలించడం జరిగిందని గౌరవ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు 11 నెలల క్రితం 26 లక్షల తో సింగరేణి సి ఎస్ ఆర్ నిధుల నుండి డివిజన్ ప్రజల కొరకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయగా దానికి వంటగది మరియు డైనింగ్ హాల్ లేకపోవడంతో మా డివిజన్ ప్రజలు ఏదైనా శుభకార్యాలు జరుపుకోవడం కష్టమవుతుందని జిఎం గారికి తెలుపగానే వెంటనే స్పందించిన జిఎం లలిత్ కుమార్ కమ్యూనిటీ హాల్ కు ప్రక్కన కిచెన్ తో పాటు డైనింగ్ హాల్ నిర్మాణం చేసి వీలైనంత తొందరలో కమ్యూనిటీ హాల్ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మడిపెల్లి మల్లేష్ తెలిపారు డివిజన్ ప్రజల కొరకు కమ్యూనిటీ హాల్ మరియు బయో టాయిలెట్స్ నిర్మాణం కు కృషి చేసిన రామగుండం ఎమ్మెల్యే అభివృద్ధి ప్రదాత రాజ్ ఠాకూర్ గారికి మరియు ఆర్జీవన్ జీఎం లలిత కుమార్ గారికి ఒకటో డివిజన్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ అన్నారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ ఎల్ రమేష్, సివిల్ డిపార్ట్మెంట్ డీజీఎం వరప్రసాద్, ఎస్టేట్ ఆఫీసర్ కే సాంబశివరావు, ఏరియా సర్వే ఆఫీసర్ జీఎన్ రాజు, ఏరియా ఇన్వర్మెంట్ ఆఫీసర్ వేణు కుమార్,ఎంటసిపి మేనేజర్ మల్లికార్జున్ యాదవ్,డివిజన్ సోషల్ మీడియా నాయకులు గుర్రాల మల్లేష్ యాదవ్ తో పాటు మేడిపల్లి గ్రామస్తులు మద్ది చంద్రయ్య గౌడ్,రవికంటి నాగరాజు, సింగం సతీష్ గౌడ్,నితీష్ తదితరులు పాల్గొన్నారు


# రామగుండం అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సుశాంత్ శ్రీవాత్సవకు అనుమాస శ్రీనివాస్ విజ్ఞప్తి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం రైల్వే స్టేషన్ వెళ్ళే దారిలో ఎల్సి గేట్ 50 దగ్గర ఉన్న అండర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన సంవత్సరాలు గడిచినా, ఇప్పటికీ లైట్లు ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు, రాకపోకలు చేసే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రామగుండం డిఆర్యూసిసి రైల్వే సభ్యుడు అనుమాస శ్రీనివాస్ జీన్స్ తెలిపారు.ఈ సమస్యను పరిష్కరించాలంటూ ఆయన రామగుండం అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్ సుశాంత్ శ్రీవాత్సవకు శనివారం విజ్ఞప్తి పత్రం అందజేశారు.శ్రీనివాస్ మాట్లాడుతూ, అండర్ బ్రిడ్జ్‌లో రాత్రి వేళల్లో దారిని ఉపయోగించే ప్రజలకు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, వెంటనే స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే అక్కడ స్కూల్ బస్సులు, టూ వీలర్లు, పాదచారులు తరచూ ప్రయాణించే ప్రాంతం కావడంతో ప్రజా భద్రత దృష్ట్యా వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ అక్టోబర్ 25(అక్షరం న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలో ని గంగారం కోమట్లగూడెం పశువులకు ఇంటింటికి తిరిగి గాలి కుంటు వ్యాధి నివారణకు వ్యాక్షిన్ వేస్తున్నారని డాక్టర్ నరేష్ అనిల్ యాదవ్ తెలిపారు ఒక రోజు ముందుగా (గామపంచాయతీలో చాటింపు వేయించామని శనివారం ఈకార్యక్రమాన్ని (పారంభించినట్లు ఆయన పేర్కొన్నారు మండలం లోదాదాపు అన్ని (గామాలలో ఈవ్యాక్షిన్ కార్యక్రమాన్ని చేపట్టామనిఅన్నారు ఇటీవల కాలంలో మండల కేంద్రంమైన గంగారం (గామపంచాయతీ కోమట్లగూడెం క్యాంపు నిర్వహించామని డాక్టర్ నరేష్అనిల్ యాదవ్ అన్నారు ఒక్కో(గామ పంచాయతీ ని మూడు బృందాలు గోపాల మిత్రులు సిబ్బంది పనిచేస్తున్నాయని అన్నారు ఈకార్యక్రమాలలోఎల్ఎస్ఏలు గోపాల మిత్రలు సుర్ణపాక సతీష్ రవి రైతులు తదితరులు పాల్గొన్నారు

# తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా ప్రభుత్వం కోనుగోలు చేయాలి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -25(అక్షరం న్యూస్ )**

అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదురొంటున్నారని, తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బుంపల్లి సురేందర్ రావు, ఏద్దండి నరసింహ రెడ్డి డిమాండ్ చేశారు శనివారం మండల కేంద్రం లోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో పాత్రికేయుల సమావేశం ఏర్పటు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సక్రమంగా ధాన్యం సేకరణ చేపట్టక పోవడం వల్లే రైతులు నష్టపోయారని అన్నారు. నామమాత్రంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, సెంటర్లలో కనీస సౌకర్యాలు లేవన్నారు. టార్పాలిన్లు లేక ధాన్యం తడిసిందన్నారుధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలని, కొనుగోలును వేగంగా పూర్తి చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు కోసం రైతులు రోజులతరబడి పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారుగడిచిన అసెంబ్లీ ఎన్నికల ముం దు వరి రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి రూ. 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉమ్మడి జిల్లా కో అప్షన్ సర్వర్ పాషా, సీనియర్ నాయకులు దబ్బేడ రాజు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.1388 కోట్ల నిధులు తీసుకొచ్చిన ఘనత కడియం శ్రీహరిదే....

**ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం**

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు**

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)అక్టోబరు25 :**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి కోసం రూ.1388 కోట్ల నిధులు తీసు కొచ్చిన ఘనత ఎమ్మెల్యే కడియం శ్రీహరికే దక్కుతుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. మండల కేంద్రంలో శనివారం నియోజకవర్గ పరిధిలోని ఆర్అండ్ బి,పీఆర్ హ్యామ్ రోడ్ల అభివృద్ధికి గాను రూ.330 కోట్లు మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి, అందుకు సహకరించిన ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి చిత్రపటానికి జిల్లాగ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబుతో పాటు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రఘునాథపల్లి నుండి గబ్బెట వరకు, అలాగే రఘునాధపల్లి నుండి ఆశ్వరావుపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం రూ.24 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు,నియోజక అభివృద్ధి కోసం అంకిత భావంతో కృషి చేస్తున్న కడియం శ్రీహరిపై కొందరు పని పసలేని సన్నాసులు విమర్శలు చేయడం వారి దివాళకోరుతనానికి నిదర్శనంగా నిలుస్తుందని పరోక్షంగా మాజీ ఎమ్మెల్యే రాజయ్యపై మండిపడ్డారు. రైతులు అరుగాలం కష్టపడి పండించిన ధాన్యంకు మద్దతు ధర కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతు పక్షపాతి అని నిరూపించుకుందని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్.మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఎండి. బాషమియా, పర్శ సిద్దేశ్, తోటకూరి రమేష్, నాయకులు గాదె మహేందర్ రెడ్డి, మేకల నరేందర్, కావటి భాస్కర్, తాటికొండ వెంకటేష్ యాదవ్, మహ్మద్ అబ్బాస్ మియా. లోనె శ్రావణ్ కుమార్, గొరిగె రవి, చెంచు రమేష్, కడారి రవి, మాల్య నాయక్, లోనె రవిందర్. రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు





# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ







**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/అక్టోబర్-25(అక్షరం న్యూస్)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలు ఐనా చిన్న బోనాల,ఇల్లంతకుంట, నర్మాల,వేములవాడ, బాలుర పాఠశాల లు ఐనా బోయినిపల్లి,ముస్తాబాద్ లలో 2025-26సంవత్సరం కు గాను మిగిలిన సిట్ల భర్తీ కోసం ఐదవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు రాజన్న సిరిసిల్ల జిల్లా సమన్వయ అధికారి జే జే తెరిస్సా ఒక ప్రకటన లో తెలిపారు ఇప్పటికే ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థుల్లో మెరిట్ జాబితాలో ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అధికారులు తెలిపారు. అడ్మిషన్ పొందదలచిన అభ్యర్థులు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ కాపీలను జత చేసి దరఖాస్తులను ఈ నెల 29 మధ్యాహ్నం3 గంటల లోపు చిన్న బోనాల గురుకుల పాఠశాల లో లేదా దగ్గర లో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రవేశ పరీక్ష రాసిన వారికి సీట్లు మెరిట్ ఆధారంగా, పరీక్ష రాయకపోయిన అభ్యర్థులకు ఈ నెల 30వ తేదీన ఉదయం 10గంటలకు చిన్న బోనాల లోని గురుకుల పాఠశాల లో కౌన్సిలింగ్/ లాటరీ విధానంలో కేటాయించబడతాయని . రాజన్న సిరిసిల్ల జిల్లా సమన్వయ అధికారి జే జే తెరిస్సా ఒక ప్రకటన లో పేర్కొన్నారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు.. ఆ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి..!

**మంది మాత్రమే ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ వెల్లడించారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి..ఇక ఇంత మంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి. 2009 ఎన్నికల్లో 13 మంది, 2014లో 21 మంది, 2018లో 18 మంది పోటీ పడ్డారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 19 మంది పోటీ పడ్డారు. ఈ 19 మందిలో బీఆర్ఎస్ తరపున పోటీ చేసిన మాగంటి గోపీనాథ్ గెలుపొంది వరుసగా రెండోసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు.**




**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరాం అధికారికంగా ప్రకటించారు. మొత్తం 211 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, 81 మంది అభ్యర్థులు అర్హత పొందినట్లు పేర్కొన్నారు. వీరిలో ఇవాళ వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, పలువురు స్వతంత్రులు మొత్తం 23 మంది నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో పోటీలో 58 మంది మాత్రమే ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ వెల్లడించారు.

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి..ఇక ఇంత మంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి. 2009 ఎన్నికల్లో 13 మంది, 2014లో 21 మంది, 2018లో 18 మంది పోటీ పడ్డారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 19 మంది పోటీ పడ్డారు. ఈ 19 మందిలో బీఆర్ఎస్ తరపున పోటీ చేసిన మాగంటి గోపీనాథ్ గెలుపొంది వరుసగా రెండోసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు.భారీగా నామినేషన్లు ఎందుకంటే..?అధికార కాంగ్రెస్ పార్టీని ఓడించడమే లక్ష్యంగా ఫార్మాసిటీ, ట్రిపుల్ఆర్ బాధితులు, నిరుద్యోగులతోపాటు వివిధ వర్గాలకు చెందిన కాంగ్రెస్ బాధితులు భారీ సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. అయితే, అందులో సగానికిపైగా నామినేషన్లను ఎన్నికల అధికారులు తిరస్కరించడంతో వారంతా ఆందోళనకు దిగారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికకు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీకి చెందిన అభ్యర్థులతోపాటు వివిధ వర్గాలకు చెందిన 211 మంది అభ్యర్థులు మొత్తంగా 321 నామినేషన్లను దాఖలు చేశారు. బుధవారం ఉదయం ప్రారంభమైన నామినేషన్ల పరిశీలన గురువారం తెల్లవారుజామున 3 గంటల దాకా కొనసాగింది. మొత్తం 321 నామినేషన్లను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి.. 186 నామినేషన్లను తిరస్కరించారు. మిగిలిన 135 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్టు తేల్చారు. నామినేషన్ల పరిశీలన అనంతరం 130 మందికి చెందిన నామినేషన్లను వివిధ కారణాలతో తిరస్కరించగా, 81 మంది అభ్యర్థుల నామినేషన్లకు ఆమోదం తెలిపారు.

# తమిళనాడులోనూ 'సర్'.. హైకోర్టుకు తెలిపిన ఈసీ




బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ రాజకీయంగా తీవ్ర దుమారం రేగిన విషయం తెలిసిందే. దీనిపై ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. 'సర్'కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. ఎస్ఐఆర్ పేరుతో బీహార్‌లో పెద్ద ఎత్తున ఎన్నికల రిగ్గింగ్ జరుగుతోందని ఆరోపించాయి. అయితే, ప్రతిపక్షాల ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది.అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడడమే సర్ ప్రాథమిక లక్ష్యమని ఈసీ పేర్కొంటున్నది. అంతేకాదు, దశలవారీగా దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (%ూ×=%) చేపట్టనున్నట్లు ఇటీవలే ఈసీ ప్రకటించిన విషయం తెలిసిందే. అందుకు అనుగుణంగానే తమిళనాడులోనూ 'సర్' నిర్వహించనున్నట్లు ఈసీ తాజాగా తెలిపింది. ఒక వారం రోజుల్లో రాష్ట్రంలో ఇది ప్రారంభం అవుతుందని శుక్రవారం మద్రాస్ హైకోర్టుకు (%మీుఎతీుం ఎఅస్త్రష్ట జశీబతీ%) తెలిపింది.అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమబెంగాల్ శాసనసభలకు 2026లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బిహార్‌లో సర్ ప్రక్రియ పూర్తయ్యింది. 7.472 కోట్ల పేర్లతో తుది జాబితాను సెప్టెంబర్ 30న ఈసీ ప్రచురించింది. అన్ని రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల సవరణను ప్రారంభించే పని జరుగుతోందని.. ప్రారంభంపై తుది నిర్ణయం ఎన్నికల కమిషన్ తీసుకుంటుందని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఇటీవలే తెలిపారు.




# ఔషధానికి ఏఐ దన్ను

**పర్సనలైజ్డ్ మెడిసిన్‌లో అత్యాధునిక ఏఐ ఆధారిత జెనోమిక్ సొల్యూషన్స్**
**ఎంజీఐ టెక్‌తో జీనీపవరెక్స్ వ్యూహాత్మక భాగస్వామ్యం**

లైఫ్‌సైన్సెస్ రంగంలోనూ కృత్రిమ మేధస్సు (ఏఐ) శరవేగంగా విస్తరిస్తోంది. మారుతున్న జీవనశైలికి అనుగుణంగా పొంచి ఉన్న ప్రాణాంతక వ్యాధులను జన్యు శాస్త్రం సాయంతో నిర్మూలించే అధ్యయనంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ కీలకంగా మారుతున్నదిప్పుడు. జెనోమిక్స్ ఆధారంగా పర్సనలైజ్డ్ మెడిసిన్ ఆవిష్కరణలో దూసుకుపోతున్న హైదరాబాదీ ఏఐ-ఆధారిత జీనీపవరెక్స్.. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది, సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ఎంజీఐ టెక్ కంపెనీ లిమిటెడ్‌కు కీలక భాగస్వామిగా మారింది. ఈ రెండు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందంతో జన్యుశాస్త్ర అధ్యయనంలో ఎన్నో అంతు చిక్కని, సుదీర్ఘకాలంగా వేధించే మొండి వ్యాధులకు కూడా సులభమైన రీతిలో కచ్చితత్వంతో పనిచేసే మందులను తయారు చేసే వీలుంటుంది. అత్యాధునిక సీక్వెన్సింగ్, ఏఐ ఆధారిత విశ్లేషణ, ప్రెడిక్టివ్ హెల్త్‌కేర్, ప్రెసిషన్ మెడిసిన్, దీర్ఘకాలిక వ్యాధులపై అధ్యయనంలో ఈ సంస్థల భాగస్వామ్యం కీలక మలుపు కానుంది. అత్యంత ప్రభావవంతంగా పనిచేసే పర్సనలైజ్డ్ మెడిసిన్ తయారీ, క్లినికల్ గ్రేడ్ జన్యు సేవలు, జన్యు శాస్త్రం, బయో ఇన్ఫర్మేటిక్స్ వంటి అంశాల్లో ఈ కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా సేవలు అందించనున్నాయి. ఏఐ ఆధారిత డేటా, సీక్వెన్ ప్లాట్‌ఫారంలను కలిగిన ఎంజీఐతో కలిసి పనిచేయడంలో జన్యుశాస్త్రంతో కూడిన వ్యక్తిగత వైద్య సేవల్లో గేమ్ ఛేంజర్‌గా మారుతుందని జీనీపవరెక్స్ వ్యవస్థాపకులు డా. కళ్యాణ్ రామ్ ఉప్పులూరి తెలిపారు. ఎంజీఐ వద్ద ఉన్న అత్యంత బలమైన సీక్వెన్సింగ్ ప్లాట్‌ఫారంలను తమవద్ద ఉన్న ఏఐ ఆధారిత టెక్నాలజీతో సమ్మిళతం చేయనున్నట్టు చెప్పారు. దీంతో మరింత కచ్చితత్వంతో, లోతైన వివరణాత్మక ఫలితాలను పొందడానికి వీలుంటుందని, దీంతో సకాలంలో ఆరోగ్య సంరక్షణకు నివారణ పరిష్కారాలను పొందవచ్చని జీనీపవరెక్స్ ఎండీ డా. హిమ జ్యోతి చల్లా పేర్కొన్నారు. అనంతరం ఎంజీఐ టెక్ కంపెనీ ఆసియా-పసిఫిక్ జీఎం రాయ్ టాన్ మాట్లాడుతూ.. 'పర్సనలైజ్డ్ మెడిసిన్‌లో వైద్య సేవలు అందించడంలో ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం కీలకపాత్రను పోషించనుంది. జీనీపవరెక్స్ వద్ద ఉన్న వినూత్న ఏఐ ఆధారిత విశ్లేషణలతో అధునాతన జన్యు సాంకేతికతలను అనుసంధానం చేయడం వలన ఊహించని స్థాయిలో సత్ఫలితాలు పొందే వీలుంటుంది' అన్నారు.

అంతర్జాతీయ స్థాయికి..హైదరాబాద్‌కు చెందిన జీనీపవరెక్స్ దేశవ్యాప్తంగా ఏఐ ఆధారిత జెనోమిక్ హెల్త్‌కేర్ సేవలను అందిస్తోంది. నాన్-కమ్యూనికెబుల్ వ్యాధుల నివారణకు అవసరమైన వైద్య సేవలను అందించడంలో జీనీపవరెక్స్ ప్రసిద్ధి చెందింది. గుండె సంబంధిత వ్యాధులు, డయాబెటిస్, వంశపారంపర్యంగా వచ్చే క్యాన్సర్లు, ఫార్మాకో జెనోమిక్స్, దీర్ఘకాలిక, జీవనశైలి సంబంధిత వ్యాధుల స్థితిగతులను అత్యంత కచ్చితత్వంతో అంచనా వేస్తూ అధునాతన వైద్యానికి అవసరమైన టెక్నాలజీని అందిస్తోంది. అదేవిధంగా సింగపూర్ కేంద్రంగా 6 ఖండాల్లో విస్తరించిన ఎంజీఐ టెక్ కంపెనీ లిమిటెడ్ సంస్థ.. లైఫ్‌సైన్స్ ఆర్‌అండ్‌డీ అంశాల్లో అగ్రగామిగా ఎదిగింది. అత్యంత సమర్థవంతమైన క్లినికల్ గ్రేడ్ జీన్ సీక్వెన్సర్లను స్వతంత్రంగా అభివృద్ధి చేసి, భారీగా ఉత్పత్తి చేయగల కొన్ని సంస్థలలో ఎంజీఐ ఒకటి. కాగా, జన్యుశాస్త్ర పరిశోధనలో ఈ రెండు సంస్థల కలయికతో హైదరాబాద్‌కు చెందిన జీనీపవరెక్స్ అంతర్జాతీయ స్థాయిలో జన్యు సంబంధిత సేవలను అందించే సంస్థగా నిలవనుంది.

# బిజినెస్





## విమాన మృతుల కుటుంబాలకు రూ.కోటి..

**పరిహారం ప్రకటించిన టాటా గ్రూప్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్**

అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబాలకు టాటా గ్రూప్స్ పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ ప్రకటించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఈ క్షణంలో తమ బాధ వర్ణనాతీతమని చంద్రశేఖరన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐ 171 విమాన ప్రమాదం విషాద సంఘటనతో తాము తీవ్రంగా వేదనకు గురయ్యామని.. ఈ సమయంలో తాము అనుభవిస్తున్న దుఃఖాన్ని వ్యక్తపరిచేందుకు పదాలు కూడా లేవని పేర్కొన్నారు. తమ ఆలోచలన్నీ ప్రమాదంలో ప్రియమైన వారిని కోల్పోయిన వారి, గాయపడ్డవారి కుటుంబాలతోనే ఉన్నాయని చంద్రశేఖరన్ సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. విషాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి వ్యక్తి కుటుంబానికి రూ.కోటి పరిహారాన్ని ఎయిర్ ఇండియా అందిస్తుందని వెల్లడించారు. గాయపడ్డ వారి వైద్య ఖర్చులను భరించనున్నట్లు వెల్లడించారు. అవసరమైన మద్దతు అందేలా చూస్తామన్నారు. జేబీ మెడికల్ ఆసుపత్రి హాస్టల్‌ను నిర్మించి ఇస్తామన్నారు. ఈ రోజు తన వృత్తి జీవితంలో అత్యంత విషాదకరమైన రోజని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా విమానం ఏ-171 అహ్మదాబాద్‌లో కూలిపోయిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు ప్రమాదంలో దాదాపు 186 మంది వరకు చనిపోగా మృతదేహాలను రికవరీ చేశారు. అయితే, ఘోర ప్రమాదం నుంచి ఓ వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డాడు. 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బందితో ఉన్న ఎయిర్ ఇండియా విమానం గురువారం మధ్యాహ్నం టేకాఫ్ కాగా.. రెండు నిమిషాల్లోనే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కేవలం రెండు సె లోని ఒక మెడికల్ కాలేజీ హాస్టల్ పై టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే కూలిపోయింది. ప్రమాదంలో మిగతా ఎవరూ ప్రాణాలు బయటపడేందుకు అవకాశం లేదని అధికార వర్గాలు తెలిపాయి.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## వర్షాకాలంలో బొప్పాయి పండ్లను తప్పనిసరిగా తినాల్సిందే..

బొప్పాయి పండ్లు మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. కానీ బొప్పాయి పండ్లను మనం వర్షాకాలంలో ఎక్కువగా తినాల్సి ఉంటుంది. బొప్పాయి పండ్లను తినడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. వర్షాకాలంలో ఈ పండ్లను తినాలా, వద్దా అని చాలా మంది సందేహిస్తుంటారు. కానీ ఈ పండ్లను ఈ సీజన్‌లోనే కచ్చితంగా తినాలని వైద్యులు సూచిస్తున్నారు. బొప్పాయి పండ్లలో అనేక ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. బొప్పాయి పండ్లలో పపైన్, కైమో పపైన్ అనే ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి జీర్ణ రసాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. మనం తిన్న ఆహారంలో ఉండే ప్రోటీన్లు, కొవ్వులను జీర్ణం చేయడంలో ఇవి సహాయం చేస్తాయి. వర్షాకాలంలో మన జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. కానీ బొప్పాయి పండ్లను తింటే జీర్ణ వ్యవస్థను యాక్టివ్‌గా ఉండేలా చేయవచ్చు. దీంతో ఆహారం సులభంగా జీర్ణం అవడమే కాదు, గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి.ఇన్ఫెక్షన్లకు చెక్..వర్షాకాలంలో ఫుడ్ పాయిజనింగ్ జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కానీ బొప్పాయి పండును తింటే ఫుడ్ పాయిజనింగ్‌ను నివారిస్తుంది. ఇందుకు కారణం అయ్యే బ్యాక్టీరియా, ఇతర క్రిములను నాశనం చేసే గుణాలు బొప్పాయి పండ్లలో ఉంటాయి. ఈ పండ్లను తింటే విరేచనాలు తగ్గుతాయి. పొట్టలో ఉండే నులి పురుగులు సైతం నశిస్తాయి. మలబద్ధకం ఉన్నవారు బొప్పాయి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. విరేచనం సాఫీగా అవుతుంది. పేగుల్లో ఉండే మలం పూర్తిగా బయటకు వస్తుంది. బొప్పాయి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. విటమిన్ ఎ, విటమిన్ ఇ, ఫ్లేవనాయిడ్స్ తదితర యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఈ పండులో అధికంగా ఉంటాయి. ఇవి వర్షాకాలంలో సహజంగానే మనకు వచ్చే ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయం చేస్తాయి. ఈ సీజన్‌లో వచ్చే ఫ్లూ, దగ్గు, జలుబు వంటి ఇన్‌ఫెక్షన్లను తగ్గేలా చేస్తాయి. ఈ పండులోని విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచి వ్యాధులను తగ్గేలా చేస్తాయి. కనుక ఈ సీజన్‌లో బొప్పాయి పండ్లను విడిచిపెట్టకుండా తినాలని వైద్యులు సూచిస్తున్నారు.

నొప్పులు, వాపులకు..బొప్పాయి పండ్లను తినడం వల్ల శరీరంలోని వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ పండ్లలో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి బొప్పాయి పండ్లు ఎంతగానో మేలు చేస్తాయి. బొప్పాయి పండ్లలో ఉండే విటమిన్లు ఎ, సి, ఇ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయం చేస్తాయి. వర్షాకాలం కారణంగా గాలిలో తేమ అధికంగా ఉంటుంది. దీంతో చర్మం డల్‌గా మారుతుంది. కొందరికి దురదలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు బొప్పాయి పండ్లను తింటుండాలి. లేదా వీటిని గుజ్జుగా చేసి ఫేస్ ప్యాక్‌లా కూడా ఉపయోగించవచ్చు. బొప్పాయి పండు ఫేస్ ప్యాక్‌ను వాడితే ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. మొటిమలు, మచ్చలు సైతం పోతాయి.బరువు తగ్గేందుకు..వర్షాకాలంలో తలెత్తే విరేచనాల సమస్య వంటి వాటి కారణంగా కొందరికి శరీరంలో ద్రవాలు త్వరగా బయటకు పోతాయి. అలాంటి వారు బొప్పాయి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. ఈ పండ్లలో ఉండే ఎంజైమ్‌లు జీవక్రియలను సరిగ్గా నిర్వహించడంలో సహాయం చేస్తాయి. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనే డైట్‌లో ఉన్నవారు బొప్పాయి పండ్లను రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది.



ఈ పండ్లలో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్లను రక్షిస్తుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే శుక్లాల సమస్య రాకుండా చూస్తుంది. బొప్పాయి పండ్ల గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల షుగర్ ఉన్నవారు ఈ పండ్లను తిన్నా షుగర్ లెవల్స్ పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ పండ్లను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఇలా బొప్పాయి పండ్లను వర్షాకాలంలో ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.



## రుచికే కాదు.. ఆరోగ్యానికీ రోజ్‌మేరీ!

విదేశాల నుంచి దిగుమతైన ఆహార పదార్థాల్లో ఒకటి రోజ్‌మేరీ. పాశ్చాత్య వంటలకు మరింత రుచిని జోడించేందుకు దీనిని జతచేస్తారు. అయితే రుచికి మాత్రమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలకు రోజ్‌మేరీ ప్రసిద్ధి చెందింది. ఇది మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా రోగనిరోధక శక్తి పెంచడంలోనూ సాయపడుతుంది. రోజ్‌మేరీ వల్ల మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి.

రోజ్ మేరీ మెదడు ఆరోగ్యాన్ని పెంపొందించడంలో గణనీయమైన పాత్ర పోషిస్తుందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. విద్యార్థుల్లో ఏకాగ్రత పెంచడానికి, వృద్ధుల్లో అల్జీమర్స్ ప్రభావాన్ని తగ్గించడానికి రోజ్‌మేరీ ఉపయోగపడుతుంది. రోజ్‌మేరీ మెదడుకు రక్త ప్రవాహాన్ని పెంచుతుంది, దీనివల్ల మెదడుకు ఎక్కువ ఆక్సిజన్, పోషకాలు అందుతాయి. తద్వారా మానసిక స్పష్టత మెరుగుపడుతుంది.రోజ్‌మేరీ ఒత్తిడి, ఆందోళనను తగ్గించి, మంచి నిద్రను ప్రోత్సహిస్తుంది. ఒత్తిడి తగ్గడం వల్ల జ్ఞాపకశక్తి, ఆలోచన స్పష్టత మెరుగుపడతాయి. రోజ్‌మేరీలోని 1, 8-సినియోల్ అనే సమ్మేళనం ఎసిటైల్‌కోలిన్ విచ్ఛిన్నం కాకుండా నిరోధిస్తుంది. ఇది జ్ఞాపకశక్తి, ఏకాగ్రత సామర్థ్యాన్ని పెంచుతుంది. రోజ్‌మేరీలోని యాంటి ఆక్సిడెంట్లు ఆక్సిడేటివ్ ఒత్తిడి నుండి మెదడు కణాలను రక్షిస్తాయి. ఈ యాంటి ఆక్సిడెంట్, యాంటి ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు మెదడు కణాల పనితీరును మెరుగుపరుస్తాయట.రోజ్‌మేరీ ఆకుల వాసనే ఉల్లాసాన్నీ ఉత్సాహాన్నీ అందిస్తుంది. ఉద్వేగాలు నియంత్రణలో ఉంటాయి. మనసు ప్రశాంతంగా ఉంటుంది. నాలుగైదు నిమిషాలు ఈ వాసన పీల్చడం వల్ల ఏకాగ్రత పెరుగుతుంది. అంతేకాదు, రోజ్‌మేరీ ఆకులను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల జీర్ణక్రియలు సాఫీగా సాగుతాయి. కడుపుబ్బరం, ఊబకాయం తగ్గుతాయి.రోజ్‌మేరీ ఆకుల్లో సి-విటమిన్ గణనీయంగా లభిస్తుంది. దానివల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. నోటిపూత రాదు. రక్తపోటు అదుపులో ఉంటుంది. గుండెజబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు.

# గ్రామగ్రామాన సిపిఐ శతవసంతోత్సవాలు జరపాలి

- డిసెంబర్ 26న ముగింపు ఉత్సవాలు పండుగల జరుపుకుందాం.
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా.




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / అక్టోబర్ 25/ అక్షరం న్యూస్ – : గ్రామగ్రామాన సిపిఐ శతవసంత ఉత్సావాలు సంబరంగా జరుపోకోవాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక శేషగిరిభవన్'లో శనివారం జరిగిన లక్ష్మీదేవిపల్లి సిపిఐ మండల సమితి సభ్యుల సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. డిసెంబర్ 26నాటికి పార్టీ శతవసంతాలు పూర్తి చేసుకొంటోందని, ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో జెండావిష్కరణలు జరిపి పార్టీ పోరాట చరిత్రను ప్రజలకు వివరించాలన్నారు. ఖమ్మంలో 26న జాతీయ స్థాయి ముగింపు ఉత్సావాల బహిరంగ సభ జరగబోతోందని జిల్లా నుంచి లక్ష మందిని తరలించే దిశగా పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ సభకు 40దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, మామిడాల ధనలక్ష్మి, రత్నకుమారి, దార శ్రీనివాస్, నూనావత్ గోవిందు, పూర్ణచందర్ రావు, శాపావత్ రవి, కళ్లెం సత్యనారాయణ, కుంజా రాంబాబు, దేవరగట్ల రాంబాబు, కరం జనార్ధన్, వెంకటనర్సయ్య, మంద నిర్మల, మిర్యాల రాము, సంగం రాము, జర్పుల హరి, జర్పుల మురళి, ధనుంజయ్, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి మాజీ నేత కోడూరి బాబురావుకి ఘన నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / అక్టోబర్ 25 / అక్షరం న్యూస్ – : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సింగరేణి కార్మిక ప్రాంతం చుంచుపల్లి మండలంలోని 3 ఇంక్లైన్ గ్రామపంచాయతీ నివాసి బేరియం కెమికల్స్ ఫ్యాక్టరీ ఏఐటియుసి మాజీ నేత కోడూరి బాబురావు గుండెపోటుతో వారి స్వగృహంలో మరణించారు, వారి మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐటియుసి అగ్ర నాయకులు యూనియన్ కొమరయ్య, కూనంనేని సాంబశివరావు, బరిగెల సాయిలు, బేరియం కెమికల్స్ ఫ్యాక్టరీ ఏఐటీయూసీ మాజీ కార్యదర్శి సారయ్య నాయకత్వంలో బాబురావు కార్మిక నాయకుడిగా అనేక ఉద్యమాలలో పాల్గొని హక్కులు సాధించడం జరిగిందని అన్నారు. బాబురావు సతీమణి కోదూరి బుచ్చమ్మ, కుమారులు కోదూరి రమేష్, సురేష్, శ్రీనివాస్, మరియు వారి కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి తెలిపి పార్టీ అండగా ఉంటుందని ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యవర్గ సభ్యుడు బరిగెల భూపేష్, సిపిఐ నాయకులు కుమారి కృష్ణ ,ఎడ్ల రమేష్, బట్టు నరేష్, కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ, పి.కృష్ణ, జి.భరత్, ఎన్.సునీల్, ఎన్.వెంకన్న, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీ బలం

- టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు .
- ఘనంగా మైనారిటీ మండల ఉపాధ్యక్షుడు సైఫుద్దీన్ జన్మదిన వేడుకలు.



భద్రాద్రి కొత్తగూడెం / సుజాతనగర్ / అక్టోబర్ 25 / అక్షరం న్యూస్ – : కొత్తగూడెం నియోజకవర్గం , సుజాతనగర్ మండలం,బేతంపుడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ మండల ఉపాధ్యక్షుడు సైఫుద్దీన్ జన్మదిన వేడుకలను టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు స్వగృహంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు సైఫుద్దీన్ తో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం సైఫుద్దీన్ ను శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు. ఈ వేడుకలో తేజావత్.శ్రీను, తేజావత్. సాయి పాల్గొన్నారు.

## అనారోగ్యం తో మహిళ మృతి



భ(ధాదికొత్తగూడెం జిల్లా/గుండాల/అక్టోబర్ 15 (అక్షరం న్యూస్) గుండాల మండలం లోని చింతలపాడు గ్రామానికి చెందిన గాందేర్ల జయమ్మ వయస్సు 60 అనారోగ్యం తో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం 7 గంటలసమయలో మృతి చెందారు దింతో వారి కుటుంబలో విషాదచేయాల అలుముకున్నాయి

# ఆక్స్ఫర్డ్ పాఠశాలలో డ్రాయింగ్ పోటీలు



కరీంనగర్/చిగురుమామిడి అక్టోబర్ 25 (అక్షరం న్యూస్)చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో పిల్లలకు డ్రాయింగ్ పోటీలు శని వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ డివిజనల్ మేనేజర్ పైడయ్య మరియు ఎస్ టి ఎం శ్రీరామోజు నాగేశ్వర్ మాట్లాడుతూ ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు నవంబర్ 14 రోజు బాలల దినోత్సవం పురస్కరించుకొని బహుమతులు ప్రధానం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవడం వల్ల కలిగే లాభాల గురించి అవగాహన కల్పించారు.

## దింపుడు కళ్ళం భూమిని కాపాడాలని తాసిల్దార్ కి వినతి పత్రం



ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 25(అక్షరం న్యూస్)

ఓదెల మండలం మడక గ్రామం లో మానేరు పక్కన స్మశాన వాటిక సమీపంలో గల దింపుడు కళ్ళం భూమిని అన్యాక్రాంతం కాకుండా నిరోధించాలని కోరుతూ మడక గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి గోశిక రాజేశం మరియు మడక గ్రామ మాజీ ఆదర్శ రైతు నోముల మాధవరెడ్డి ఓదెల తాసిల్దార్ కు శనివారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గోశిక రాజేశం మాట్లాడుతూ గ్రామంలో మానేరు ప్రక్కనగల స్మశాన వాటిక మరియు దింపుడు కళ్ళంపూర్వ కాలం నుంచీ ఈ స్థలాన్ని ప్రజలు గ్రామ సామూహిక ప్రయోజనార్థం అంత్యక్రియల్లో భాగంగా దింపుడు కళ్ళం అవసరం కోసం వినియోగిస్తున్నారని. ఆ ప్రదేశంలో దుర్గమ్మ గుడి, మంచినీటి సరఫరా మోటారు, రోడ్డు సదుపాయాలు కూడా ఉన్నాయని అయితే ఇటీవల కొందరు వ్యక్తులు ఆ స్థలాన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దింపుడు కల్లం భూమి ప్రజల అవసరాలకు, సంప్రదాయానికి సంబంధించినదని పేర్కొంటూ, దానిని రక్షించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, స్థలాన్ని గ్రామ ప్రజల పేరుతో శాశ్వతంగా రికార్డు చేయాలని కోరడం జరిగిందని అనధికార ఆక్రమణలు నివారించి, సామూహిక స్థలాన్ని కాపాడేందుకు తహసీల్దార్ తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## దాసరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు



ఓదెల /పెద్దపల్లి.అక్టోబర్ 25(అక్షరం న్యూస్ )

ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి . తనయుడు దాసరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించిన అనంతరం కేక్ కట్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ దాసరి ప్రశాంత్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్,మాజీ సర్పంచ్ గుండేటి మధుయాదవ్, బినవేణి పర్శరాములు,యువ నాయకులు గడ్డం అజయ్, పిట్టల అరుణ్,గడ్డం శ్యామ్,పూసల సుమన్,గుండేటి అరవింద్,అంబాల కుమార్, సూత్రాల శ్రావణ్,చెరుకు సాగర్,గ్యారవేణి మహేష్, మెరుగు మణికంఠ,పూసల శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం

**టీజీ రెడ్కో జిల్లా మేనేజర్ గంగుల ప్రతాప్ రెడ్డి**



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )అక్టోబరు 25: పర్యావరణ పరిరక్షణలో భాగంగా సహజ వనరుల వినియోగమే లక్ష్యంతో సౌర విద్యుత్తును అందరికి అందుబాటులోకి తీసువచ్చేందుకు సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహం అందిస్తుం దని టీజీ రెడ్కో జిల్లా మేనేజర్ గంగుల ప్రతాప్ రెడ్డి అన్నారు. ప్రధాన మంత్రి సూర్యాఘర్ ముక్త్ బిజిలి యోజన పథకం పై మండల కేంద్రంలోని మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఫ్త్ బిజిలి యోజన పథకంలో గృహ విద్యుత్తు వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం కిలో వాట్కు రూ.30 వేల నుండి మూడు కిలోవాట్లకు రూ.78 వేల వరకు రాయితీ ఇస్తుందని తెలిపారు. సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా గృహ అవసరాలకు పోను మిగతా విద్యుత్తును నెట్ మీటర్ ద్వారా విద్యుత్తు సంస్థలకు విక్రయించి అదనపు ఆదాయంపొందే అవకాశం కలుగుతుందని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోని సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేస కోవాలిని సూచించారు. సమావేశంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రకాష్, ఫీల్డ్ ఆఫీసర్ దీపక్, మహిళ సంఘాల సభ్యులు మినుముల పద్మావతి, లక్ష్మి, కోళ్ల కీర్తన తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనుల ప్రారంభించిన ఎమ్మెల్యే



మ హ బూ బా బా ద్ /కేసముద్రం /అక్టోబర్ 25/అక్షరం న్యూస్ :- కేసముద్రం మండలం కాల్వల గ్రామంలో సి ఆర్ ఆర్ నిధుల ద్వారా 4 కోట్లు రూ, మంజూరైన, బీటీ రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని టెంకాయ కొట్టి ప్రారంభించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని గ్రామాలపై అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించారాని, రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలను అన్ని విధాలుగా ఆదుకునేందుకు ఇప్పటికే ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు.గ్రామంలోని అని వార్డును అభివృద్ధి చేసేందుకు స్వయ శక్తుల కృషి చేస్తానని, నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు సరిగ్గా లేనట్లయితే లేదంటే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు, ప్రజా సమస్యల దృష్టిలో పెట్టుకొని సత్వర పరిష్కారంగా ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న ఆర్టీవో నెంబర్ రావుల మురళీ మాజీ పీసీసీ సభ్యులు దాస్రు నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు
- ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ

కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 25/అక్షరం న్యూస్:

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా.. జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదన్నారు. శనివారం జమ్మికుంట పట్టణంలోని టిడబ్ల్యూజేఎఫ్ కార్యాలయంలో నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు సౌడమల్ల యోహాన్ ఆధ్వర్యంలో ఫెడరేషన్ సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హాజరైన జిల్లా కార్యదర్శి కుతాడి బాపురావు మాట్లాడుతూ... మెజారిటీ జర్నలిస్టుల జీవన పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఒరిగిందేమి లేదన్నారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సౌడమల్ల యోహాన్, ఏ బూ సి సంపత్, టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు భూపతి సంతోష్, అరికిల్ల భానుచందర్,దొడ్డే రాజేంద్రప్రసాద్, కందుకూరి రాజు, నరేష్, రచ్చ రవికృష్ణ, కొక్కుల శ్రీరామ్, నాగపురి రాజు, గుండ రాజేంద్రప్రసాద్, తాళ్లపల్లి నవీన్, కె .వంశి, పెద్ది సంతోష్, జీడి రాజు, దొడ్డే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# ఖైదీ-2 సీక్వెల్‌లో బిజీగా లోకేశ్ కనగరాజ్



దర్శకుడు లోకేష్ కనగరాజ్ చివరిగా రజనీకాంత్ హీరోగా కూలీ అనే సినిమా చేశాడు. అతని గత సినిమాలతో పోలిస్తే, ఆ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేదు. చెప్పుకోదగ్గ కలెక్షన్స్ వచ్చాయి, కానీ లోకేష్ కెరీర్‌లోనే అది వీకెస్ట్ వర్క్ అనే ముద్ర పడింది. ఈ సినిమా తర్వాత కమల్ హాసన్, రజనీకాంత్ కలిసి చేస్తున్న సినిమా కూడా లోకేష్ కనగరాజ్ డైరెక్ట్ చేస్తాడని అందరూ భావించారు. అయితే, అది నిజం కాదని తర్వాత తెలిసింది. అయితే, ఎట్టకేలకు మరోసారి రజనీకాంత్ అనే సినిమా చేసి హిట్ కొట్టాలని ఆయన ప్రయత్నం చేసినట్టు కూడా వార్తలు వచ్చాయి. అయితే, ఆ వార్తలన్నీ కేవలం ప్రచారానికే పరిమితమయ్యాయి. తాజాగా అందుతున్న సమాచారం మేరకు, లోకేష్ తన తర్వాతి సినిమాగా కార్తి హీరోగా నటించిన ఖైదీ సినిమాకి సీక్వెల్‌గా ఖైదీ 2 చేయబోతున్నాడు. ఈ సినిమా లోకేష్ కనగరాజ్ సినిమాకి యూనివర్స్‌లో భాగంగా ఉండబోతోంది. ఈ సినిమాకి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు మొదలైనట్లుగా అధికారిక సమాచారం. కార్తి హీరోగా వచ్చిన ఖైదీ సినిమా అప్పట్లో పెద్ద బ్లాక్ బస్టర్ హిట్ అయింది. దానికి సీక్వెల్‌గా ప్లాన్ చేస్తున్నా, ఖైదీ 2 ఎలా ఉండబోతుందా అని ఆసక్తి రేగుతోంది.

# పురుషాధిక్యంలో మౌనమే సమాధానం

**కాజోల్ టాక్ షోలో జాన్వీ ఆసక్తికర విషయాలు**



పురుషాధిక్య ప్రపంచంలో నెగ్గుకురావాలంటే కొన్నిసార్లు మౌనంగా ఉండాల్సిందేనని నటి జాన్వీకపూర్ అభిప్రాయపడ్డారు. తాను ఎన్నోసార్లు అలా ఉన్నానని చెప్పారు. పరిశ్రమలో కొన్నిసార్లు ఎదుర్కొంటోన్న సమస్యలపై ఆమె 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' టాక్ షోలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దర్శకనిర్మాత కరణ్‌జోహార్‌తో కలిసి జాన్వీ సందడి చేశారు. సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి ఇండస్ట్రీకి వచ్చాను. అయినప్పటికీ కొన్ని విషయాలు ఇక్కడికి వచ్చాకే నేర్చుకున్నాను. ఇక్కడ కొనసాగాలంటే పురుష అహంకారాన్ని ఎదుర్కోవాలి. నలుగురు మహిళలు ఉన్న ప్రదేశంలో నేను ధైర్యంగా నా అభిప్రాయాన్ని వ్యక్తం చేయగలను.. కానీ, అదే ప్రదేశంలో నలుగురు పురుషులు ఉంటే మాత్రం నేను నా అభిప్రాయాన్ని వ్యక్తంచేయలేను. ఎందుకంటే వారు నొచ్చుకోకుండా వెల్లడించాల్సి ఉంటుంది. దీనికి చాలా నేర్పు ఉండాలి. నేను ఈ విషయంలో ఎన్నో పోరాటాలు చేశాను. ఒక్కోసారి మనల్ని మనం తక్కువ చేసుకోవాలి. ఎంత గొప్పగా నటించే సామర్థ్యం ఉన్నప్పటికీ అవతలి వారి కోసం కొంచెం తగ్గి నటించాల్సి వస్తుంది. అలాగే మరికొన్నిసార్లు మనకు నచ్చని విషయాలను 'ఇది నాకు నచ్చలేదు.. నేను చేయను' అని చెప్పే బదులు.. నాకు అర్థం కావడం లేదు అని చెప్పాల్సిన పరిస్థితులు వచ్చాయి. ఎన్నో రాజకీయాలను ఎదుర్కోవాలని జాన్వీకపూర్ చెప్పారు. ఈ విషయాలన్నీ ఆ షో వ్యాఖ్యాతల్లో ఒకరైన ట్వింకిల్ ఖన్నా అంగీకరించారు. తాను కూడా 1990ల్లో పరిశ్రమలో ఉన్నప్పుడు ఇలాంటి ఇబ్బందులను ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈ విషయం తనకు ఇప్పటికీ అర్థం కాదని పేర్కొన్నారు. ఇటీవల కూడా జాన్వీకపూర్ నెపోటిజం గురించి తన అభిప్రాయాన్ని ధైర్యంగా చెప్పారు. బయట వ్యక్తుల కష్టాలు వినడానికి అందరూ ఆసక్తి చూపుతారు కానీ, ఇండస్ట్రీకి చెందినవారు ఇబ్బందులు పడుతున్నామంటే ఎవరూ వినరని తెలిపారు.

# ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడిగా నిలుస్తున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్

జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 25: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఏర్పరుచుకున్న సాన్నిహిత్యం ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. రామగుండం నియోజకవర్గం నుంచి దాదాపు రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యే మక్కాన్సింగ్. ముఖ్యమంత్రిని ఎప్పుడంటే అప్పుడు కలుసుకునే అవకాశమున్న ఏకైక ఎమ్మెల్యేగా ఆయన పేరు వినిపిస్తోంది. పలు పర్యటనల్లో ముఖ్యమంత్రితో కలిసి పాల్గొంటూ, రాజకీయ వేదికపై తన ప్రాధాన్యతను మరింతగా పెంచుకుంటున్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధతో మక్కాన్సింగ్ పనులు ఇతర మంత్రివర్గ సభ్యుల వద్ద కూడా వేగంగా సాఫీగా జరుగుతున్నాయి. రామగుండం అభివృద్ధిని నిజమైన దిశలో నడిపించాలన్న సంకల్పంతో ఆయన అనేక ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. వాటి అమలుకు నిరంతరం కృషి చేస్తున్నారు. దీంతో నిధుల సమీకరణ, అభివృద్ధి కార్యక్రమాల వేగవంతం వంటి అంశాల్లో రామగుండంకు మంచి రోజులు మొదలయ్యాయి.

రామగుండం రాజకీయ చరిత్రలో ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రికి ఇంత దగ్గరగా ఉండే ఎమ్మెల్యే లేరనే విషయం విశేషం. ఈ అదృష్టం మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ను వరించడంతో ఆయనకు అన్ని విధాలా సహకారం లభిస్తోంది. "సంకల్పం ఉన్న చోట సహకారం సహజం" అనే సూత్రం ఇక్కడ సాక్షాత్కారమవుతోంది.

తెలంగాణా ఏర్పాటుకి ముందు మేడారం నియోజకవర్గం ఉన్న సమయంలో మాతంగి నరసయ్య, మాల మల్లేశం, కొప్పుల ఈశ్వర్ వంటి పలువురు ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ, వారు ముఖ్యమంత్రిని ఎప్పుడంటే అప్పుడు కలుసుకునే అవకాశం పొందలేదు.



1983లో ఎన్టీ రామారావు 84 ల నాదెండ్ల భాస్కరరావు 1985లో మళ్ళీ ఎన్టీ రామారావు ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో మరి చెన్నారెడ్డి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి కోట్ల విజయభాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పని చేశారు. ఆ సమయంలో ఎమ్మెల్యేలుగా అయినా మాలే మల్లేశం నరసయ్య, 1994లో ఎన్టీ రామారావు 95లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఇక్కడ ఎమ్మెల్యేలు ఉమ్మడి రాష్ట్రంలో అంత ప్రాధాన్యత పొందలేకపోయారు. హుజురాబాద్ నుంచి గెలిచిన పెద్దిరెడ్డి మాత్రం చంద్రబాబు నాయుడుకు దగ్గరయ్యారు. 99 లో చంద్రబాబు నాయుడు మేడారం నుంచి మాతంగి నరసయ్య పనిచేశారు. 2004లో మొదటిసారి గెలుపొందిన మేడారం నుంచి కొప్పుల ఈశ్వర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తో కలుసుకున్నది తక్కువసార్లే.

2009లో రామగుండం నియోజకవర్గం ఏర్పడిన తర్వాత తొలి ఎమ్మెల్యేగా సోమారపు సత్యనారాయణ ఎన్నికయ్యారు. ఆయనకు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తో మంచి సాన్నిహిత్యం ఉన్నప్పటికీ, నేరుగా ఎప్పుడైనా కలుసుకునే అవకాశం లేదు. 2010లో ముఖ్యమంత్రి అయిన కొణిజేటి రోశయ్య కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అవున సమయంలో అప్పటికే టిఆర్ఎస్ లో చేరిన సోమారపు సత్యనారాయణ పెద్దగా కలుసుకున్న దాఖలాలు లేవు. 2014లో సోమారపు సత్యనారాయణ మళ్లి గెలిచినప్పటికీ ముఖ్యమంత్రి అయిన కె. చంద్రశేఖర్ రావు తో కూడా ఆయనకు మంచి అనుబంధ ఉన్నప్పటికీ రాజకీయ పరిస్థితులు వేరుగా ఉండేది. .2018లో రామగుండం నుంచి తెలంగాణ ఉద్యమకారుడు కోరు కంటి చందర్ గెలిచి, కేసీఆర్ కు అభిమాన పాత్రుడయ్యారు. అయితే టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా గుర్తింపు పొందినప్పటికీ, ఆయనకూ నేరుగా ముఖ్యమంత్రిని తరచుగా కలుసుకునే అవకాశం ఉండేది కాదు.అయితే, ప్రస్తుత పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. ఎవరు ఊహించని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ పై చూపుతున్న విశ్వాసం, ఆయనకు ఇస్తున్న ప్రాధాన్యత రామగుండం ప్రజల్లో కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. అభివృద్ధి మార్గంలో రామగుండం మరింత దూసుకుపోబోతోందనే నమ్మకం ప్రజల్లో బలపడుతోంది. రామగుండం అభివృద్ధి దిశగా రాజకీయంగా కొత్త చరిత్ర సృష్టిస్తున్న నాయకుడిగా మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ పేరు నిలవడం ఖాయం.

# వంగర ఘటనపై సమగ్ర దర్యాప్తుకు ఆదేశించాం..ప్రణవ్..

- బాలిక మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన ప్రణవ్.
- బాలిక మృతదేహాన్ని అడ్డుపెట్టుకొని శవ రాజకీయాలు చేయడం సిగ్గుచేటు..
- ఓటు చోరీపై ఎలక్షన్ కమిషన్ కౌశిక్ రెడ్డి చంప చెళ్లుమనిపించింది.
- కౌశిక్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో మండిపడిన ప్రణవ్.

కరీంనగర్/హుజురాబాద్/అక్టోబర్ 25/అక్షరం న్యూస్:

శుక్రవారం రోజున భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో హుజురాబాద్ మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన శ్రీ వర్షిత అనే బాలిక ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని,దీనిపై ఇప్పటికే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విచారణకు ఆదేశించారని,నిదేదిక రాగానే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియజేశారు.బాలిక మృతదేహాన్ని అడ్డుపెట్టుకొని కౌశిక్ రెడ్డి చేసిన ధర్నా చూస్తే సభ్య సమాజం తలదించుకునేలా ఉందని,పాప చనిపోయి పుట్టెడు దుఃఖంలో తల్లిదండ్రులు ఉంటే దీన్ని కౌశిక్ రెడ్డి అదునుగాతీసుకొని పోస్ట్ మార్టం అయిన తర్వాత బాలిక మృతదేహాన్ని అంబేద్కర్ చౌరస్తాలో పెట్టి ధర్నా చేయడం




నీచమైన రాజకీయమని,అప్పుడు ఓట్ల కోసం సెంటిమెంట్ వాడుకున్నాడని,ఇప్పుడు శవరాజకీయాలను కౌశిక్ రెడ్డి ప్రోత్సహిస్తున్నాడని ఇది సిగ్గు చేటని అన్నారు.కౌశిక్ రెడ్డి లాంటి దౌర్భాగ్యపు ఎమ్మెల్యే ను దేశంలో ఇంతవరకు చూడలేదని అన్నారు.కౌశిక్ రెడ్డికి అంతలా సహాయం చేయాలి అనుకుంటే నేరుగా అధికారులతో మాట్లాడి సహాయం చేయాలి కానీ ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయడం మంచిదికాదని అన్నారు.

### ఓటు చోరీపై అసత్యపు ప్రచారాలు మానుకో కౌశిక్ రెడ్డి...ప్రణవ్

ఓటు చోరీ జరిగిందని ఆరోపించిన కౌశిక్ రెడ్డికి ఎన్నికల సంఘం గట్టిగా బుద్ధి చెప్పిందని,చెంప చెల్లుమనేలా సమాధానం ఇచ్చిందని ఇప్పటికైనా కౌశిక్ రెడ్డి బుద్ధి మార్చుకోవాలని కోరారు.ఎన్నికల సంఘం గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇదే ఓట్లు ఆ అపార్ట్మెంట్ లో ఉన్నాయని సమాధానం ఇవ్వగా బిఆర్ఎస్ నాయకులు తెల్లమొహం వేశారని అన్నారు.

# సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ సభ్యుడు రమేశ్ బాబు ఎన్‌టిపిసి రామగుండం సందర్శన



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కేంద్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ (సి ఈ ర్ సి) సభ్యుడు, ఎన్‌టిపిసి మాజీ ఆపరేషన్స్ డైరెక్టర్ రమేశ్ బాబు వీ. రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్‌ను శనివారం సందర్శించారు.ఆయన రాక సందర్భంగా రామగుండం మరియు తెలంగాణ ఎన్‌టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత, విభాగాధిపతులు, జనరల్ మేనేజర్లు హృదయపూర్వకంగా స్వాగతం పలికారు. విఐపి గెస్ట్ హౌస్ వద్ద పుష్పగుచ్ఛం



అందించారు.సందర్శనలో భాగంగా తెలంగాణ స్విచ్‌యార్డ్‌ను పరిశీలించి, కొత్తగా నిర్మించిన తెలంగాణ సెక్యూరిటీ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. అనంతరం తెలంగాణ ప్లాంట్, మియావాకి తోట, 176 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు మరియు 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సౌర ప్రాజెక్టును పరిశీలించారు.ఈ సందర్శన ద్వారా పునరుత్పాదక, శాశ్వత విద్యుత్ ఉత్పత్తిపై ఎన్‌టిపిసికి ఉన్న నిబద్ధతను ఆయన ప్రశంసించారు.





Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609